## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:22 | శుక్రవారం అక్టోబర్ 09, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# సుపరిపాలనకు

## మొబైల్ ఫోన్ ఓ మంచి టూల్: మోదీ

- మొబైల్ సాంకేతికత సుపరిపాలనకు వారధి.
- 5జీతో ప్రతి జిల్లాకు వేగవంతమైన ఇంటర్నెట్.
- DBTతో నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సాయం.
- సైబర్ మోసాలు, డీప్‌ఫేక్‌లపై కొత్త టెక్నాలజీ అవసరం.



ఒకప్పుడు మాట్లాడుకోవడానికి, సందేశాలు పంపించేందుకు మాత్రమే ఉపయోగపడిన మొబైల్ ఫోన్.. నేడు సుపరిపాలన కు వారధిగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రభుత్వ సేవలను ఇది ప్రజల అరచేతిలోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. గురువారం జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2026లో ప్రసంగించిన మోదీ.. డిజిటల్ ఇండియా ప్రయాణాన్ని వివరించారు.
"5జీ సేవల విస్తరణతో దేశంలో ఇంటర్నెట్ వేగం గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ అందుబాటులోకి వచ్చింది. మొబైల్ సాంకేతికతతో ప్రయాణ సమయం, నిరీక్షణ, ఖర్చులు తగ్గాయి. గేమింగ్, కంటెంట్ క్రియేషన్ వంటి కొత్త రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయి. డిజిటల్ సేవల ద్వారా ప్రభుత్వ పథకాలు ప్రజలకు వేగంగా చేరుతున్నాయి. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ఐడీ)తో నేరుగా లబ్ధిదారుల ఖాతాకే ప్రభుత్వ సంక్షేమ పథకాల సాయం చేరుతోంది. దీంతో రూ.5 లక్షల కోట్ల మేర సొమ్మును తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా అరికట్టగలిగాం" అని ప్రధాని మోదీ వివరించారు.

### సుప్రీంకోర్టు న్యాయమూర్తులంతా ఒకే ధర్మాసనంపై..

సాంకేతికత కొద్దిమందికే పరిమితం చేయకుండా, ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మోదీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

2లో▸



## మూడోరోజు మొదలైన నిరసనలు..

### రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

- CEC జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ఇండియా కూటమి నేతల నిరసన.
- విపక్ష ఎంపీలు రాజ్‌ఘాట్ వద్ద నివాళులు అర్పించారు.
- రాహుల్‌గాంధీ మోదీ, అమిత్‌షా తదితరులపై తీవ్ర ఆరోపణలు చేశారు.
- విపక్ష ఎంపీలు రాష్ట్రపతి ముర్మును కలిసి వినతిపత్రం ఇవ్వనున్నారు.

ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ.. దేశ రాజధాని దిల్లీలో కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు నిరసనకు దిగారు. ఆందోళనల్లో భాగంగా తొలుత విపక్ష ఎంపీలంతా కలిసి రాజ్‌ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.
"300 మంది ఎంపీలందరం కలిసి ప్రశాంతంగా ఆందోళన చేయాలనుకుంటున్నాం. నిన్న జంతర్‌మంతర్ వద్దకు వెళ్లాలని ప్రయత్నించాం. కానీ మమ్మల్ని అనుమతించలేదు. మొదటి రోజు మమ్మల్ని ఎన్నికల సంఘం వద్దకు వెళ్లకుండా ఆపారు. ఆ తర్వాత నిన్న జంతర్ మంతర్‌కు వెళ్లి నిరసన తెలియజేస్తామని అడిగితే.. మమ్మల్ని ఆపేశారు. మా వాళ్లను కొట్టారు. వాళ్లకు శిక్ష పడుతుంది. ఇది మా హామీ. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేందుకు మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, జ్ఞానేశ్ కుమార్ కుట్ర పన్నుతున్నారు. ఆ నలుగురికి శిక్ష పడటం మీరే చూస్తారు" అని రాహుల్ అన్నారు.

2లో▸

## జీఎస్టీ సంస్కరణల్లో రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడాలి

### నిజాయితీ పన్నుదారులకు సులభమైన విధానం.. పన్ను మోసాలపై కఠిన చర్యలు



2లో▸

- తెలంగాణకు ఏటా రూ.800 కోట్లకుపైగా ఆదాయ ప్రభావం.. మరింత ఆర్థిక నష్టం జరిగే అవకాశం
- హైదరాబాద్‌లో జీఎస్టీఎన్, జీఎస్టీ కౌన్సిల్ ప్రాంతీయ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి
- స్క్రాప్ రంగం, గుర్తింపు దొంగతనాలపై మంత్రుల బృందం ఏర్పాటు చేయాలని ప్రతిపాదన

జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తూనే రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను పరిరక్షించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్రాన్ని కోరారు. 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి అనుసరణ ప్రక్రియను సరళీకరించడంతో పాటు, ఉద్దేశపూర్వకంగా పన్ను ఎగవేతకు పాల్పడే వారిపై జీరో టాలరెన్స్ విధానం కొనసాగాలని స్పష్టం చేశారు.

## డిజిటల్ మౌలిక సదుపాయాల్లో ఇండియా నెంబర్1: చంద్రబాబు

### డిజిటల్ మౌలిక సదుపాయాల్లో భారత్ నంబర్1 అని చంద్రబాబు.



2లో▸

- ఏపీలో డిజిటల్ హబ్‌లు, డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి.
- ప్రతి 50 కి.మీ.కు పోర్ట్/ఫిషింగ్ హార్బర్ ఉండేలా ప్రణాళికలు.
- పరిపాలనలో ఏఐ, సాంకేతికతతో సేవలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.

## మధిర స్థానిక శ్రీ సాయి వెంకటేశ్వర హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ నందు అనేకమైన ఆరోపణలు




ప్రశ్నిస్తే 'మా దగ్గర కొనొద్దు' అంటూ గుమాస్తా వీరస్వామి నిర్లక్ష్య సమాధానం.. పట్టించుకోని ప్రొప్రైటర్, మేనేజర్!

## గొడ్డలి పార్టీతో అభివృద్ధి కుంటుపడింది: హోం మంత్రి అనిత



2లో▸

గుంటూరు ఛానల్ పొడిగింపుతో 28 వేల ఎకరాలకు సాగునీరు.
మహిళా సంఘాలకు రూ.3 కోట్ల శ్రీనిధి రుణాలు, పనిముట్లు అందజేత.
పర్చూరులో రూ.75 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆందోళనలు కొనసాగిస్తాం: మహేశ్ గౌడ్



2లో▸

## ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పోరుబాట నాంపల్లిలో భారీ నిరసన

**•సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్.. రాహుల్ ప్రియాంక గాంధీల అరెస్టులను ఖండించిన కాంగ్రెస్**

జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 8:

నాంపల్లి కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహారశైలిని నిరసిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఓటు హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ టీపీసీసీ పిలుపు మేరకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలతో నాంపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పార్టీ జెండాలతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాంపల్లి బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం అక్కడ ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీల అరెస్టులను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ నాయకులపై నిర్బంధ చర్యలు చేపట్టడం సరికాదన్నారు.కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. ఓటు హక్కును పరిరక్షించాలి ఎన్నికల వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలి ప్రజల ఓటు.. ప్రజల హక్కు అంటూ నినదించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజల ఓటు హక్కుకు భంగం కలిగించే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ప్రజల గొంతుకను అణిచివేసే చర్యలను కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘం విరమించుకోవాలని డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీల అరెస్టులను తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా వారియర్స్ కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నిరసన సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని పర్యవేక్షించారు.





## దీప్తికి పద్మశాలీల ఆపన్నహస్తం. రూ.1.61 లక్షల ఆర్థిక సాయం

జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8, 2026

కాగజ్‌నగర్ : ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి పద్మశాలి కుల బాంధవులు మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. కుమారి సిందం దీప్తి కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలకు అండగా నిలిచేందుకు కుల బాంధవులు, మిత్రులు, శ్రేయోభిలాషులు సమిష్టిగా రూ.1,61,032 ఆర్థిక సహాయం అందించారు.

పట్టణంలోని ఎల్లగౌడ్ తోటలో ఉన్న పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో దీప్తిని ఘనంగా సన్మానించారు. అనంతరం సేకరించిన రూ.1,61,032 మొత్తాన్ని దీప్తి బ్యాంకు ఖాతాలో జమ చేసి, అందుకు సంబంధించిన చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. దీప్తి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని కుల బాంధవులు, మిత్రులు, శ్రేయోభిలాషులు స్పందించి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. సమాజంలో పరస్పర సహకారం, మానవతా విలువలకు ఈ కార్యక్రమం నిదర్శనమని పేర్కొన్నారు.

తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికీ దీప్తి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో సిందం చంద్రయ్య, గుల్లపెల్లి ఆనంద్, గుల్లపెల్లి నాగేశ్వర్‌రావు, వాడ్నాల వెంకట నర్సయ్య, నూతి సుదర్శన్, గడదాసు మల్లయ్య, మామిడాల రామకృష్ణ, కొంపల్లి సుదర్శన్, బూర నర్సింహం, గోరంట్ల సజీవన్, షామంతుల శ్రీనివాస్, ఆడెపు జానకిరాములు, గడదాసు శంకరయ్య, నులిగొండ మొండయ్య, దండే లక్ష్మణ్, నులిగొండ సత్యనారాయణ, వలపదాసు రమేష్, ప్రసాద్, పొన్న రమేష్, పద్మశాలి కుల బాంధవులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంక్షేమంలో భాగంగా సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు,

**•రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8, 2026:




ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మండల తహసీల్దార్ సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి సి.ఎం. బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సి.ఎం. బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి, వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ చూపేలా ప్రోత్సహించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. మందమర్రి మోడల్ స్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక కావడం సంతోషకరమని, తాను ఎం.పి.గా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి మందమర్రిలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయించానని తెలిపారు. విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రత, క్రమశిక్షణతో చదువుకుంటే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలని, తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో వసతి సదుపాయంతో కూడిన 2 వేల 500 విద్యార్థులకు సోమన్‌పల్లిలో 200 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదిలో ఈ పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ప్రజాపాలన ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి, వాటిని దశల వారీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులుగా నేనావత్ రవి రాథోడ్

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



నాగర్ కర్నూల్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులుగా ఆమనగల్లు పట్టణానికి చెందిన (సాకిబండతాండ) నేనావత్ రవి రాథోడ్ నియమితులైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు.

ఈ బాధ్యత నాకు అప్పగించిన పార్టీ పెద్దలకు, నాయకులలకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ముఖ్యంగా నా నియామకానికి సహకరించిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, జిల్లా అధ్యక్షుడు నరేంద్రరావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరేష్ చారి . ప్రత్యేక ధన్యవాదాలు మరియు హృదయపూర్వక కృతజ్ఞతలు.

పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, బీజేవైఎం బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తాను. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, నాయకత్వం సూచించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాను.

గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, యువతను పెద్ద సంఖ్యలో పార్టీతో అనుసంధానం చేసి, బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నా వంతు కృషి చేస్తాను.

పార్టీ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని.తెలిపారు.

## దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

**•బతుకమ్మ నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్**

జనసముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



దసరా, శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక హనుమాన్ దేవాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు, సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు.

ఈ నెల శనివారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో బతుకమ్మల నిమజ్జనం కోసం చెరువు వద్ద స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు. చెరువులో నీటి మట్టం తక్కువగా ఉండటాన్ని గమనించి, నిమజ్జనానికి అనువైన ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే అంశంపై అధికారులతో చర్చించారు.

నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ పండుగ, దసరా వేడుకలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి, మేనేజర్ ఆంజనేయులు, కౌన్సిలర్లు ఎంగలి భాగ్యమ్మ, ముక్కాల వెంకటయ్య, ఎర్రబోలు మహేష్, నాగిళ్ల జగన్, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, పూసలి సత్యం, సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## దివ్య క్షేత్రం భద్రాద్రిలో మహాలయ పితృపక్షాల సందర్భంగా పుణ్య గోదావరి నది వద్ద జరుగుతున్న పితృ కార్యాలు దాతల సహకారంతో అన్నదానాలు.

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 8 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

భాద్రపద బహుళంలో పితృదేవతలకు ప్రీతికరమైన మహాలయ పక్షాలు (పితృపక్షాలు)సెప్టెంబర్ 27వతేదీ భాద్రపద బహుళ పాడ్యమి ఆదివారం నుండి భాద్రపద అమావాస్య (మహాలయ (పెద్దల) అమావాస్య అక్టోబర్ 10 శనివారం వరకు మహాలయ పితృపక్షాలు జరుగుతాయి. ఈ పితృపక్షాలలో స్వర్గస్తులైన మాతా పితృలకు, తమ వంశంలోని స్వర్గస్తులైన ఇతర పెద్దలకు తమ ఇండ్ల వద్ద, పవిత్ర నదీ తీరాల వద్ద పితృదేవతలను పూజించి వారికి పిండ ప్రధానాలు ఆచరించడం హైందవ సంస్కృతిలో కృతయుగం నుండి వస్తున్న మన సాంప్రదాయం. దీనిలో భాగంగా పితృమూర్తి పుణ్యక్షేత్రమైన భద్రాచలం దివ్య క్షేత్రంలో దక్షిణముఖంగా ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నదిలో తమ పితృదేవతలకు భక్తులు పిండ ప్రదానాలు ఆచరిస్తుంటారు. పితృపక్ష పుణ్య దినములు కావడంతో స్వర్గస్తులైన తమ తల్లితండ్రులకు, ఇతర కుటుంబ సభ్యులకు పిండప్రదానాలు చేసుకున్నవారు పితృదేవతల ఆశీస్సులను కోరుతూ అన్నదానాలు చేస్తారు. ఈ ప్రక్రియలో భాగంగా కుమారి సోమరాజు ప్రణతి, గుంటూరి. రమ,రాజశేఖర్, వినోద్, వాడ్రేవు నాగేశ్వరరావు వేదవతి, మొదలగు వారి సహాయంతో మహాలయ తితృపక్షాలలో తమ ఇంటి వద్ద గురువారం అన్నదానం నిర్వహించినట్లు రామా వజ్జల రవికుమార్ దంపతులు తెలిపారు. అక్టోబర్ 9 మరియు 10 వ తేదీలలో ముగుస్తున్న పితృపక్షాలలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ పితృదేవతలకు మహాలయ శ్రద్ధాలు ఆచరించి పితృదేవతల దీవెనలు పొందాలని పురోహితులు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టిన బతుకమ్మ : ప్రధాన ఉపాధ్యాయురాలు వీర కుమారి.

జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 8.



మహిళా సాధికారత, ఆత్మగౌరవానికి, తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని ప్రధాన ఉపాధ్యాయురాలు వీర కుమారి పేర్కొన్నారు. పినపాక మండలం ఐలాపురం గిరిజన మహిళా ఆశ్రమ పాఠశాలలో మహిళా సాధికారత కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని వివిధ రకాల రంగురంగుల పుష్పాలతో అందంగా బతుకమ్మలను పేర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు ఆలపిస్తూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక ప్రతిబింబంగా నిలుస్తుందని, మహిళల ఐక్యత, ఆత్మవిశ్వాసం, సామాజిక చైతన్యాన్ని చాటిచెప్పే వేడుకగా దీనికి విశిష్ట స్థానం ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, సామాజిక సేవ తదితర అన్ని రంగాల్లో సమాన అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని పరిచయం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సీతారాములు, పద్మ,, విజయ, అన్నపూర్ణ, ముత్తయ్య, నాగేశ్వరరావు, బాబురావు, ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేశారు.

## ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం ఏర్పాటూ

**నూతన కార్యవర్గానికి పాపిశెట్టి రాము అభినందనలు**

జన సమంద్రం ప్రతినిది పి శ్రీనివాస్.



కల్వకుర్తి నియోజకవర్గ ఒగ్గు బీర్ల కళాకారుల సంఘాన్ని గురువారం ఆమనగల్లు పట్టణంలోని శుభం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడిగా బర్ల రమేష్, ఉపాధ్యక్షుడిగా సందం వెంకటేష్‌ను ఎన్నుకున్నారు. కల్వకుర్తి మండల అధ్యక్షుడిగా వస్పరి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా రాచూరు యాదయ్య, ఆమనగల్లు మండల అధ్యక్షుడిగా మల్లేష్, ఉపాధ్యక్షుడిగా శ్రీశైలం, కడ్తాల్ మండల అధ్యక్షుడిగా శివ పడకల్, ఉపాధ్యక్షుడిగా పట్నం రామంజను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ , ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము హాజరై నూతన కార్యవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. కళాకారుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి సంఘం ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రామ్ మిత్రమండలి సభ్యుడుశ్రీను నాయక్ మరియు బన్నె శివ, వెంకటయ్య, రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి,

**•జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8, 2026:



జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను తహసిల్దార్ కృష్ణ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో రీ-సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రీ-సర్వే పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. పనులను మరింత వేగవంతంగా, నిబంధనల ప్రకారం, ఖచ్చితత్వంతో పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. రీ-సర్వే కార్యక్రమానికి గ్రామ రైతులు సహకరిస్తున్నారని, ఇదే విధంగా అధికారులు, సిబ్బందికి సహకరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, సర్వేయర్ వసంతరావ్, జి.పి.ఓ. శివకుమార్, చైన్ మెన్ రమేష్, మాజీ ఎంపీటీసీ మహేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ బిల్ రీడింగ్ లో నిర్లక్ష్యం... విద్యుత్ శాఖ పై ప్రశ్నలు

జనసముద్రం న్యూస్

కీసర మండల నాగారం పరిధిలోని కరెంటు బిల్లు ప్రతి నెల రీడింగ్ తీయక రెండు నెలలకు మూడు నెలలకు ఒకసారి రీడింగ్ తీయడం వలన యూనిట్లు పెరగడంతో యూనిట్ కాస్ట్ కూడా పెరుగుతుంది కాబట్టి లబ్ధిదారుల పైన అదనంగా భారం పడుతుంది కాబట్టి ప్రతినెల రీడింగ్ తీసి ప్రతి నెల లబ్ధిదారికి బిల్లు అందించే విషయంలో చాలాసార్లు కీసర ఎలక్ట్రిసిటీ ఏఈ గారి దృష్టికి మరియు ఏడి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కానీ పై అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదు అదే విధంగా మూడు నెలలకు రెండు నెలలకు ఒకసారి రీడింగ్ తీయడం వలన అదనంగా భారము లబ్ధిదారు పైన పడుతుంది ఇట్టి అదనబారము ఎవరు భరించాలి ఇట్టి అదనంగా వాడే రుసుమును ఎలక్ట్రిసిటీ అధికారుల నుండి వసూలు చేయవలసిందిగా లబ్ధిదారులు కోరుచున్నారు మరియు సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఈ అదనపుగా బిల్లులు పా డుతున్నాయి బిల్లులు కొట్టడంలో గందరగోళం సృష్టిస్తున్నారు దీనిపై పై అధికారులు స్పందించవలసిందిగా కాలనీవాసులు కోరుకుంటున్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి,

- 2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం
- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8, 2026:**

క్షయ వ్యాధి నిర్మూలనకు అందరం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి-జిల్లా పంచాయతీ అధికారి కిషన్, ఎన్.సి.సి. కమాండెంట్లు లతో కలిసి టి.బి. ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ 2030 నాటికి భారత దేశంలో టి.బి. (క్షయవ్యాధి)ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టి.బి. ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వార్డు, మండల స్థాయిలో జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే 15 టి.బి. ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించడం జరిగిందని తెలిపారు. టి.బి. వ్యాధి బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని, దగ్గు, తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉంటుందని తెలిపారు. సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, ఆకలి తగ్గడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా షుగర్, బి.పి. ఉన్నవారు, పొగతాగే అలవాటు ఉన్నవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి, అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 265 యాక్టివ్ టి.బి. కేసులు ఉన్నాయని, టి బి. రోగులకు ప్రతి నెలా వైద్య సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా క్షయ వ్యాధి రోగులకు పోషకాహారం కోసం నిక్షయ్ పోషణ యోజన క్రింద నెలకు 1 వేయి రూపాయలు పోషణ భత్యం పూర్తి చికిత్స కాలం అందించడం జరుగుతుందని తెలిపారు. నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా క్షయ రోగులను దత్తత తీసుకుని వారికి అవసరమైన పోషకాహారాన్ని అందించాలని, క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు. సాధారణంగా వైద్యుల సూచన మేరకు నిర్దేశిత కాలం పాటు మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు. టి.బి. రోగులను దూరం పెట్టకుండా వారికి మానసిక ధైర్యం కల్పించాలని, వ్యాధి నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలు, నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర సిబ్బంది ఒక్కొక్కరు ఒక టి.బి. రోగిని దత్తత తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. దేశ వ్యాప్తంగా టి.బి. ముక్త్ భారత్ అభియాన్ ద్వారా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఎఎన్‌ఎంలు సమన్వయంతో పని చేసి టి.బి. నిర్మూలనకు కృషి చేయాలని, రోగులను దూరంగా ఉంచకుండా వారికి అవసరమైన సహకారం, మానసిక ధైర్యం అందించాలని సూచించారు. టి.బి. నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు. టిబి నివారణ సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ నెంబర్ 1800-11-6666 ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం టి.బి. ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేసి, టి.బి. నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. టి.బి. నిర్మూలనకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్.సి.సి., మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ విద్యను బోధనలో భాగం చేయాలి,

- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య,






**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8, 2026:**

ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు డిజిటల్ విద్యా విధానాలను పూర్తిస్థాయిలో అవగాహన చేసుకొని, తరగతి గది బోధనలో సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్మల్ ఉన్నత పాఠశాల, అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, శక్తి ఐటిఐ, నస్పూర్ మండలం శ్రీరాంపూర్ ప్రాంతంలో గల అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ లలో జిల్లాలోని భౌతిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ల కోసం "ది బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" అంశంపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనకు కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ వనరులను బోధనలో సమర్థవంతంగా వినియోగించడం ద్వారా విద్యార్థులలో ఆసక్తి, అవగాహన, సృజనాత్మకత పెంపొందించవచ్చని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను వినియోగిస్తూ హైస్కూల్ విద్యను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఖాన్ అకాడమీను ఉపాధ్యాయులు విస్తృతంగా వినియోగించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచాలని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను కేవలం శిక్షణ కార్యక్రమాలకే పరిమితం చేయకుండా, పాఠశాల స్థాయిలో నిరంతరం బోధనలో భాగం చేయాలని తెలిపారు. తద్వారా విద్యార్థులకు మెరుగైన అభ్యసన అవకాశాలు కల్పించి, వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కో-ఆర్డినేటర్ జంబోజు సత్తయ్య, కోర్స్ ఇన్‌చార్జ్ రాజేశం, జిల్లా రిసోర్స్ పర్సన్స్ రాజన్న, అర్క కుమార్, భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో... రైతన్నకు క "నీటి" కష్టాలు...?

**జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 8.**

- 8 గంటలకే పరిమితమైన త్రీ ఫేస్ కరెంట్.. ఎండుతున్న వరి పంట.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు సామాజిక మాధ్యమాల్లో ఎండల వేడి, రైతన్నలకు పంట చేతికొచ్చే కాలం,ఎల్నినో ప్రభావం తదితర కారణాల వలన విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరిన ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. పినపాక మండలంలో మాత్రం విద్యుత్ పరిస్థితి ఇందుకు విభిన్నంగా ఉంది. రైతన్నకు కాలం కలిసి రాక నీటి కోసం నాన్న కష్టాలు పడుతూ ఆరుగాలం కష్టించి, అప్పులు చేసి, మందుల ధరలు భరించి చేతికి అంది వచ్చిందనుకున్న పంట నేడు కళ్లముందే ఎండిపోతుంటే ఆ రైతన్న గుండె పగులుతుంది. పినపాక లో అన్ని గ్రామాల్లో వరి అత్యంత కీలకమైన పొట్ట దశలో ఉంది. ఈ 15 రోజులు రైతులకు త్రీఫేస్ విద్యుత్ అందించగలిగితే రైతుకు, వరికి ప్రాణం పోసిన వారవుతారని మండల రైతులు చేతులు జోడించి వేడుకుంటున్నారు. విద్యుత్ అధికారులు పెడుతున్న ఇబ్బందులకు పొలంలో నీరు కనబడటం దేవుడికి తెలుసు... కానీ రైతన్న కళ్ళలో మాత్రం ఖచ్చితంగా కన్నీరు కనబడుతుంది.




**- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం:**

ప్రభుత్వం పేరుకు 12 గంటల ఉచిత త్రీ ఫేస్ కరెంటు ఇస్తున్నట్లు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అమలవుతున్నది 8 గంటలే. అది కూడా లో వోల్టేజ్ తో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. భూగర్భంలో నీళ్లున్నా.. మోటార్లు తిప్పడానికి కరెంటు లేక పినపాక మండలంలోని రైతు నిస్సహాయంగా చూస్తున్నాడు. కరెంట్ అధికారుల వైఫల్యంతో రైతు ఓడిపోయే పరిస్థితి వచ్చింది. ఈ ఏడాది పెట్టుబడి రెండింతలు అయింది. విత్తనం, ఎరువులు, పురుగు మందుల ధరలు ఆకాశాన్ని అంటాయి. ఇప్పుడు నీరు పెట్టలేక పంట ఎండిపోతే ఆ అప్పు తీర్చలేక బతుకు భారంగా మారుతుంది. అన్నదాత కుటుంబ సభ్యులు పస్తులతో మిగులుతారు.

**- ఎమ్మెల్యే పాయం జోక్యం చేసుకోవాలని రైతన్నల డిమాండ్:**

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రైతన్నల కరెంటు కష్టాలను దృష్టిలో ఉంచుకొని... ఈ కష్టకాలంలో మమ్మల్ని ఆదుకోండి. మాకు శాశ్వతంగా వద్దు... పొట్ట దశ దాటే వరకు.. ఈ 15 రోజులు మాత్రం 12 గంటల కరెంటు వచ్చేలా అధికారులపై ఒత్తిడి తీసుకురండి. మీరు చొరవ తీసుకుంటేనే మా పంట నిలుస్తుంది, మా కుటుంబాలు నిలబడతాయి." అని మండల వ్యాప్తంగా రైతన్నలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, త్రీ ఫేస్ కరెంటును పూర్తి స్థాయిలో ఇవ్వకపోతే చేతికంది వచ్చిన వేల ఎకరాల వరి పంట నష్టపోవడం ఖాయం. ఇప్పటికైనా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జోక్యం చేసుకొని రైతు కన్నీళ్లు తుడవాలని రైతన్నలు వేడుకుంటున్నారు.

**- చరవాణిలో స్పందించని ఏఈ వేణుగోపాల్ :**

గత కొంతకాలంగా మండలంలోని రైతన్నలు త్రీఫేస్ కరెంటు కోసం నానా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సమాచారం కోసం విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ కి ఫోన్ చేయగా స్పందించలేదు. ఏదేమైనా రైతన్నకు విద్యుత్ అధికారులు అండగా నిలబడి కరెంటు కష్టాలు లేకుండా చూడాలని కోరుకుందాం.

# దివ్య క్షేత్రం భద్రాద్రిలో మహాలయ పితృపక్షాల సందర్భంగా పుణ్య గోదావరి నది వద్ద జరుగుతున్న పితృ కార్యాలు దాతల సహకారంతో అన్నదానాలు.

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 8 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

భాద్రపద బహుళంలో పితృదేవతలకు ప్రీతికరమైన మహాలయ పక్షాలు (పితృపక్షాలు)సెప్టెంబర్ 27వతేదీ భాద్రపద బహుళ పాడ్యమి ఆదివారం నుండి భాద్రపద అమావాస్య (మహాలయ (పెద్దల) అమావాస్య అక్టోబర్ 10 శనివారం వరకు మహాలయ పితృపక్షాలు జరుగుతాయి. ఈ పితృపక్షాలలో స్వర్గస్తులైన మాతా పితులకు, తమ వంశంలోని స్వర్గస్తులైన ఇతర పెద్దలకు తమ ఇండ్ల వద్ద, పవిత్ర నదీ తీరాంల వద్ద పితృదేవతలను పూజించి వారికి పిండ ప్రధానాలు ఆచరించడం హైందవ సంస్కృతిలో కృతయుగం నుండి వస్తున్న మన సాంప్రదాయం. దీనిలో భాగంగా పితృ ముక్తి పుణ్యక్షేత్రమైన భద్రాచలం దివ్య క్షేత్రంలో దక్షిణముఖంగా ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నదిలో తమ పితృదేవతలకు భక్తులు పిండ ప్రదానాలు ఆచరిస్తుంటారు. పితృపక్ష పుణ్య దినములు కావడంతో స్వర్గస్తులైన తమ తల్లితండ్రులకు, ఇతర కుటుంబ సభ్యులకు పిండప్రదానాలు చేసుకున్నవారు పితృదేవతల ఆశీస్సులను కోరుతూ అన్నదానాలు చేస్తారు. ఈ ప్రక్రియలో భాగంగా కుమారి సోమరాజు ప్రణతి, గుంటూరి. రమ,రాజశేఖర్, వినోద్,మొదలగు వారి సహాయంతో మహాలయ పితృపక్షాలలో తమ ఇంటి వద్ద గురువారం అన్నదానం నిర్వహించినట్లు రామా వజ్జల రవికుమార్ దంపతులు తెలిపారు. అక్టోబర్ 9 మరియు 10 వ తేదీలలో ముగుస్తున్న పితృపక్షాలలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ పితృదేవతలకు మహాలయ శ్రద్ధాలు ఆచరించి పితృదేవతల దీవెనలు పొందాలని పురోహితులు తెలిపారు.

# ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభతరం,

- వాట్సాప్ ద్వారా నేరుగా ఫిర్యాదులు చేసుకునే అవకాశం
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8, 2026:**

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రత్యేక వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజలు తమ ఫిర్యాదులు, వినతులను నేరుగా వాట్సాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుక వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఇకపై ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగవలసిన అవసరం లేకుండా, ఇంటి నుంచే వాట్సాప్ ద్వారా తమ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లోని జిల్లా ఇన్చార్జి మంత్రి పేషీలోనూ ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించడంతో పాటు, వాటి పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఇంచార్జ్ జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు పేషీ నం.8500689596 మంచిర్యాల కలెక్టరేట్ నం.9492123642 ప్రజలు పైన పేర్కొన్న నంబర్ కు కాల్ చేయవద్దని, కేవలం వాట్సాప్ నంబర్ కు తమ ఫిర్యాదులను మెసేజ్ రూపంలో పంపవచ్చని, ఫిర్యాదులో సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, సంబంధిత ఫొటోలను జత చేయాలని, తద్వారా సమస్యను గుర్తించి, సంబంధిత శాఖకు ఫిర్యాదును పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, సులభంగా అందించడంతో పాటు, వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# భీమారంలో సీసీ రోడ్ల మరమ్మత్తులు,





## రెండు బోర్వెల్ మోటార్ల అందజేత,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8, 2026:**

భీమారం గ్రామపంచాయతీ పరిధిలో సుమారుగా15 సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి సిసి రోడ్లపై వాహనాల రాకపోకలతో గుంతలు ఏర్పడడంతో, ప్రజలు రోడ్లపై ప్రయాణం చేయాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నారని భీమారం గ్రామానికి చెందిన పలువురు స్థానికులు భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి-పున్నం చంద్, దృష్టికి తీసుకుపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడానికి వెంటనే సీసీ రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చడానికి, గురువారం రోజున కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు, అదేవిధంగా ఆరో వార్డులో, హై స్కూల్ దగ్గర గల చౌదరి వాడలో రెండు బోర్వెల్ మోటార్స్ అందజేశారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడేటి రవి, రాజ్ కుమార్ నాయక్, దాసరి ప్రకాష్, అశోక్, ఉష్క మల్ల శ్రీనివాస్, గుండు తిరుపతి, కట్ట నాగరాజు, సుంకరి ప్రకాష్, జరుపుల ఏసు కుమార్, జంగంపల్లి రాజబాబు, దార వేణి తిరుపతి, భోగి శ్రీనివాస్, పాల్గొన్నారు

# సీఐ వెంకటేశ్వర్లుకు దక్కిన అరుదైన గౌరవం.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 8.**



పినపాక మండలం, ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు కఠిన సేవ పథకాన్ని అందుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా సీఐ వెంకటేశ్వర్లు ఈ పథకాన్ని స్వీకరించారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ, పోలీస్ శాఖకు అందించిన సేవలను గుర్తిస్తూ ఈ పథకాన్ని అందజేశారు. కఠిన పరిస్థితుల్లోనూ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సీఐ వెంకటేశ్వర్లు కీలకంగా వ్యవహరించారని ఎస్పీ కొనియాడారు. పోలీస్ శాఖలో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సీఐ వెంకటేశ్వర్లును అభినందించారు. ఉన్నతాధికారుల నుంచి గుర్తింపు పొందడం పట్ల సీఐ వెంకటేశ్వర్లు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని సీఐ వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు.

# బతుకమ్మ నిమజ్జనాల్లో ప్రకృతిని కాపాడండి : ఎంపీడీవో సంకీర్త్.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 8.**




ప్రకృతిని, నీటి వనరులను ఆరాధించే పండుగ బతుకమ్మ. పినపాక మండల పరిధిలోని గోదావరి నది తీర ప్రాంతాలు, గ్రామాల్లోని చెరువులు కలుషితం కాకుండా సద్దుల బతుకమ్మ నిమజ్జన సమయంలో ప్రజలు పరిశుభ్రతా నియమాలను పాటించాలని ఎంపీడీవో సంకీర్త్ మండల ప్రజలను కోరారు. బతకమ్మ పండుగ మొదలవుతున్న నేపథ్యంలో ఎంపీడీవో కార్యాలయం నందు మాట్లాడుతూ బతుకమ్మలను గునుగు, తంగేడు, కట్ల, గుమ్మడి తదితర సహజసిద్ధమైన స్థానిక పూలతోనే పేర్చాలని, థర్మాకోల్, ప్లాస్టిక్ బేస్‌లు, కృత్రిమ రంగుల కాగితాలను ఉపయోగించకూడదని సూచించారు. గౌరమ్మ తయారీలో పసుపు లేదా సహజ మట్టిని మాత్రమే ఉపయోగించాలని, రసాయన రంగులతో కూడిన విగ్రహాలను నివారించాలని, సద్దులు, ప్రసాదాలను ప్లాస్టిక్ కవర్లలో కాకుండా స్టీల్ డబ్బాలు, విస్తరాకుల్లో తీసుకురావాలని అన్నారు. బతుకమ్మను గోదావరిలో లేదా చెరువుల్లో నిమజ్జనం చేసే ముందు పూల కట్టలకు ఉపయోగించిన ప్లాస్టిక్ దారాలు, వైర్లు, పిన్నులు తదితరాలను తప్పనిసరిగా తొలగించాలని, వెలిగించిన దీపాలను తీరంలో సురక్షిత ప్రదేశంలో ఉంచాలని, పూజా సామగ్రి తెచ్చిన కవర్లు, పాల ప్యాకెట్లు, ఖాళీ బాటిళ్లు తదితర వ్యర్థాలను నీటిలో పడేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సద్దులు, వాయినాలు పంచుకున్న అనంతరం ప్లాస్టిక్ గ్లాసులు, అరటి తొక్కలు, విస్తరాకులు పూల వ్యర్థాలను తొలగించే గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు గోదావరి నది, వాగులు, చెరువుల పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతగా మెలగాలని మండల ప్రజలను కోరారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 8.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా



పాల్గొని, వారితో కలిసి బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకల్లో సందడి చేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మహిళలు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మమేకమైన మన సంస్కృతికి బతుకమ్మ ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై. చిన్నప్పయ్య, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ ఆర్. వీణ, సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, జిల్లా నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, ముఖ్య నాయకులు ఎస్. గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్ టోల్‌గేట్ వద్ద వాహన తనిఖీలు

**●ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు చలాన్లు**

**కడ్తాల్ న్యూస్ (అక్టోబర్ 8)జనసముద్రం**



కడ్తాల్ టోల్‌గేట్ వద్ద గురువారం సాయంత్రం మహేశ్వరం ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలను తనిఖీ చేసి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి చలాన్లు విధించారు.

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవడం, రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. మోటారు వాహనాల చట్టం, ట్రాఫిక్ నిబంధనల ప్రకారం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# స్థానిక సంస్థలకు ఆర్థిక బలోపేతం

**●సమానత్వాధారిత నిధుల పంపిణీపై రాష్ట్ర ఆర్థిక సంఘం దృష్టి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిది శ్రీకాంత్ గుప్తా (అక్టోబర్ 8)జనసముద్రం**

తెలంగాణలో గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలను ఆర్థికంగా, పరిపాలనాపరంగా బలోపేతం చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం కీలక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ)తో గురువారం ఉన్నతస్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించింది.

రాష్ట్ర ఆర్థిక సంఘం అధ్యక్షుడు సిరిసిల్ల రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం సభ్యులు, సభ్య కార్యదర్శి, అధికారులు, సీజీజీ ప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితి, సొంత ఆదాయ వనరుల పెంపు, సేవల నిర్వహణ వ్యయం, పనితీరు ప్రమాణాలు, నిధులు--విధులు--సిబ్బంది బదలాయింపు, ఆస్తుల నగదీకరణ, జీఐఎస్ ఆధారిత మ్యాపింగ్, స్థానిక సంస్థలకు సమానత్వాధారిత నిధుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు.

స్థానిక సంస్థల అవసరాలు, ప్రాంతీయ అసమానతలు, జనాభా, సామాజిక--ఆర్థిక పరిస్థితులు, మౌలిక వసతులు,



పర్యావరణ పరిస్థితులు, పాలన పనితీరు ఆధారంగా నిధుల పంపిణీకి పారదర్శకమైన ప్రమాణాలు రూపొందించాల్సిన అవసరాన్ని సమావేశంలో ప్రస్తావించారు.

చట్టబద్ధమైన స్థానిక స్వపరిపాలనను బలోపేతం చేసేలా ఆచరణాత్మక, అమలు చేయదగిన సిఫారసులు రూపొందించాలని రాష్ట్ర ఆర్థిక సంఘం సూచించింది. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను పరిశీలించి తెలంగాణకు అనుకూలమైన విధాన చట్రాన్ని రూపొందించాలని పేర్కొంది.

ప్రజాప్రతినిధులు, అధికారులు, నిపుణులు, ఇతర



భాగస్వాములతో విస్తృత సంప్రదింపులు నిర్వహించి క్షేత్రస్థాయి వాస్తవాలను అధ్యయనంలో పొందుపరచాలని సూచించింది. సమావేశంలో వచ్చిన సూచనల ఆధారంగా అధ్యయన రూపకల్పన, విధానాలు, సూచికలు, ప్రతిపాదనలను సవరించి సమగ్ర నివేదికను సమర్పించాలని సీజీజీకి ఆదేశించింది.

స్థానిక సంస్థలకు న్యాయబద్ధమైన వనరుల పంపిణీ, పారదర్శక పాలన, సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ఆర్థిక సంఘం చర్యలు కొనసాగించనుంది.

# కర్కల్‌పహాడ్‌లో పశు ఆరోగ్య శిబిరం





**కడ్తాల్ న్యూస్ (అక్టోబర్ 8)జనసముద్రం**

కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్ గ్రామంలో అక్టోబర్ 9వ తేదీ శుక్రవారం పశు ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ భాను నాయక్ కేతవత్ తెలిపారు.

ఈ శిబిరంలో గ్రామీణ ప్రాంతాల పశుపోషకులు తమ పశువులకు అవసరమైన వైద్య పరీక్షలు, ఆరోగ్య సలహాలు, చికిత్సకు సంబంధించిన సేవలను వినియోగించుకోవాలని భాను నాయక్ సూచించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 3 సెకన్ల వాయిస్‌తోనే మోసం ఏఐ ఫేక్ వీడియోలపై అప్రమత్తంగా ఉండండి

**జన సముద్రం న్యూస్ । నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 8**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను సైబర్ నేరగాళ్లు దుర్వినియోగం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి ముదిగొండ సైదయ్య సూచించారు కొద్దిసెకన్ల వాయిస్ నమూనా తోనే వ్యక్తుల గొంతును అనుకరించే సాంకేతికత అందుబాటులో ఉండటంతో నకిలీ వాయిస్‌లు డీప్‌ఫేక్ వీడియోల ద్వారా మోసాలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు.

సైబర్ మోసాల నుంచి రక్షణకు ముఖ్య సూచనలు



వెంటనే డబ్బులు పంపొద్దు కుటుంబ సభ్యులు లేదా పరిచయస్తుల గొంతుతో అత్యవసరంగా డబ్బులు కావాలని ఫోన్ చేసినా ముందుగా వారిని నేరుగా మరో నంబర్‌లో [illegible] నిర్ధారించుకోవాలి.

ఓటీపీ పిన్ పాస్‌వర్డ్ చెప్పొద్దు

బ్యాంకు ఏటీఎం యూ.పీ.ఐ లేదా ఇతర ఖాతాలకు సంబంధించిన ఓ.టీ.పీ పి.న్ పాస్ వర్డ్‌లను ఫోన్ లో ఎవరికీ వెల్లడించకూడదు.

ఫేక్ వీడియోలను నమ్మొద్దు

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు ఆడియోలు నిజమైనవేనని భావించకుండా వాటి మూలాన్ని పరిశీలించి అనుమానం ఉంటే షేర్ చేయకుండా ఉండాలి. ఏఐ సాంకేతికత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని ముదిగొండ సైదయ్య కోరారు

# ఎస్ఐఆర్ విజయానికి బిఎల్వోలే కీలకం : తహాశీల్దార్ అప్క రమేష్.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 8.**



ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను శతశాతం విజయవంతంగా పూర్తి చేయడంలో బీఎల్వోల పాత్ర ఎంతో కీలకమని పినపాక తహాశీల్దార్ అప్క రమేష్ అన్నారు. బుధవారం తహాశీల్దార్ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో అంకితభావంతో విధులు నిర్వర్తించిన బీఎల్వోలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేసేందుకు బీఎల్వోలు బాధ్యతాయుతంగా పనిచేశారని కొనియాడారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించడం, అవసరమైన సమాచారాన్ని సేకరించడం, రికార్డులను సక్రమంగా నమోదు చేయడం వంటి విధులను ఎంతో శ్రద్ధతో నిర్వహించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురైన పలు సవాళ్లను అధిగమిస్తూ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడంలో బీఎల్వోల కృషి అభినందనీయమన్నారు. ఎన్నికల వ్యవస్థ పటిష్టతకు బీఎల్వోలు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. అనంతరం బీఎల్వోలను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్, తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది, బీఎల్వోలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

**●ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భరోసా**

**●జర్నలిస్టుల హక్కుల సాధనకు టీజేఎంయూ సమర శంఖం**

**●అశ్వారావుపేటలో ఘనంగా ముగిసిన టీజేఎంయు మహాసభలు**

**●అక్రిడేషన్లతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు ఇవ్వాలి**

**●.యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుపనూరి ప్రభాకర్ డిమాండ్**

అశ్వారావుపేట:

ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) సమర శంఖం పూరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్‌లో గురువారం నిర్వహించిన టీజేఎంయూ నియోజకవర్గ స్థాయి మహాసభలు అపూర్వ ఉత్సాహం, పాత్రికేయుల భారీ ఐక్యత నడుమ అత్యంత విజయవంతంగా ముగిశాయి.

?జర్నలిస్టులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు కీలక వారధిగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. వర్కింగ్



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, విద్యా రాయితీలు అందేలా ప్రభుత్వం నుంచి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొనే అక్రమ కేసులు, వేధింపుల విషయంలో తాను వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు. నిజాన్ని నిర్భయంగా సమాజం ముందుకు తీసుకురావాలని, ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసే విధంగా కలాలకు పదును పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

?వాస్తవాలను వెలికితీయడమే జర్నలిజం: జూపల్లి రమేష్ బాబు

అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేసే జర్నలిస్టులను ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. వార్తలు రాసే సమయంలో వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రచురించడం ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, సమస్య ఉన్నచోట రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

?అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ సంక్షేమ పథకాలు దక్కాలి: ఇనుపనూరి ప్రభాకర్

టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఇనుపనూరి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఎన్నో హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత విస్మరించడం పాలకులకు పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులలో చిన్న, పెద్ద అనే వ్యత్యాసాలు సృష్టించి ప్రభుత్వాలు కాలయాపన చేయడం తగదన్నారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు, పింఛన్లు, హెల్త్‌కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికల మనుగడ కోసం ప్రభుత్వ ప్రకటనలను సమానంగా కేటాయించాలని, ప్రతి జిల్లాకు రెండు చొప్పున అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు, వారు ఎదురుకుంటున్న కేసులపట్ల అండగా టీజేఎంయూ యూనియన్ అండగా ఉంటుందని, త్వరలో భద్రాద్రి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు న్యూస్ పట్ల ట్రైనింగ్ నిర్వహిస్తారని ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. అక్రిడేషన్ ఉన్న వారే జర్నలిస్ట లు కాదని, వర్కింగ్ జర్నలిస్టులు కూడా జర్నలిస్టులనే ఎవరికీ బయపడాల్సిన పనిలేదని, నిరంతరం ప్రజలకోసం, మన యూనియన్ సభ్యులకోసం మనమంతా అండగా ఉండాలని, భద్రాద్రి జిల్లా లో అన్నీ నియోజకవర్గంలో మహాసభలు నిర్వహించి, భద్రాద్రి జిల్లాలో అదిపెద్ద మీటింగ్ ఏర్పాటు చేస్తామని ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యు జె ఐ అనుబంధ సంస్థగా భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల కోసం పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, పాత్రికేయులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ?ఈ మహాసభలో టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సామల ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఏఎం కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతగట్ల రవి, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రణీత్ కుమార్, నాయకులు జి. రాజశేఖర్, రవి, శ్రీమన్నారాయణలతో పాటు నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విలేకరులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇంటికి రూ.10 వేల సాయం



**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 8 /ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల మండలంలోని సీహెచ్ పోతేపల్లి గ్రామానికి చెందిన అమర్తల రమేష్‌కు చెందిన పెంకుటిల్లు ఇటీవల కురిసిన వర్షాలకు పైకప్పు పూర్తిగా కూలిపోయింది. విషయం తెలుసుకున్న కూటమి నాయకులు స్పందించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సూచనలతో జి.కొత్తపల్లి సొసైటీ ఛైర్మన్ రేగంటి రాంబాబు, మండల యువ నాయకులు మొగతడకల ఓంప్రకాష్ గురువారం బాధిత కుటుంబానికి పైకప్పు నిర్మాణానికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు పోతన వెంకటేశ్వరరావు, జనసేన అధ్యక్షుడు గాజుల గణేష్, మండల కార్యనిర్వాహక కార్యదర్శి సూరపనేని బంగారం, బూత్ ఇన్‌ఛార్జులు గంగాధరరావు, వెంకటేష్, బాలు, ఫణి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి సర్కిల్ -- వార్డు నం. 125, కోకాపేట్‌లో వ్యర్థాల వేర్పాటుపై అవగాహన

**సైబరాబాద్ అక్టోబర్ 8**

నార్సింగి సర్కిల్ పరిధిలోని వార్డు నం. 125, కోకాపేట్‌లో ఈరోజు వ్యాపారస్తులకు తడి చెత్త, పొడి చెత్త మరియు హానికర చెత్త వేర్వేరుగా సేకరించడం, నిర్వహించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా “చీశీ దీఱఅ -- చీశీ ుత్ఱుఅవ” అంశంపై వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తూ, ప్రతి వ్యాపార సంస్థలో తడి చెత్త మరియు పొడి చెత్త కోసం రెండు ప్రత్యేక బిన్నులు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించడం జరిగింది.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు వ్యాపారస్తులు మున్సిపల్ సిబ్బందికి సహకరించి, చెత్తను మూలస్థాయిలోనే వేరు చేసి అందించాలని సూచించారు.



# రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా చింతపల్లిలో భారీ ధర్నా

- ఓటు హక్కుతో చెలగాటమాడితే ఊరుకోం
- ఎస్ఐఆర్‌పై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలి
- ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి: ఎమ్మెల్యే బాలు నాయక్





**చింతపల్లి, అక్టోబర్ 8 (జన సముద్రం న్యూస్ ప్రతినిధి):**
ప్రజాస్వామ్యానికి మూలస్తంభమైన ఓటు హక్కును కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న అనుమానాలకు ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

ఢిల్లీలో నిరసన కార్యక్రమానికి వెళ్తున్న కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనకు నిరసనగా గురువారం చింతపల్లి మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కార్యక్రమానికి నేతృత్వం వహించగా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువ నాయకులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఓటు ప్రజల హక్కు. ఎవరి దయ కాదుఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రతి అర్హుడైన పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఒక్క అర్హుడైన ఓటరు పేరు కూడా అన్యాయంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించకూడదని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందించాలని, అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు తగిన అవకాశం కల్పించాలని కోరారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓటు హక్కుతో చెలగాటమాడితే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు సామాన్యుడి చేతిలో ఉన్న అత్యంత శక్తివంతమైన హక్కు అని, దాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని అన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలి

ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు, ఓటర్ల జాబితాపై నెలకొన్న సందేహాలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.రాజ్యాంగబద్ధమైన ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఉండాలంటే ప్రతి చర్య పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని అన్నారు.అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి పౌరుడు తన పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకునే అవకాశం కల్పించాలని కోరారు.అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరుప్రజాస్వామ్య హక్కులపై ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీని ఢిల్లీలో పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ తీవ్రంగా ఖండించారు. అరెస్టులు, నిర్బంధాలతో కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ప్రజల తరఫున రాహుల్ గాంధీ లేవనెత్తుతున్న అంశాలపై సంబంధిత సంస్థలు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.సీఈసీ రాజీనామా చేయాలి.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌పై వస్తున్న ఆరోపణలు, ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై నెలకొన్న అనుమానాల నేపథ్యంలో ఆయన నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల ఓటు హక్కుపై ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సమాధానం ఇవ్వాలని కోరారు. ఓటర్ల జాబితా ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు తలెత్తకుండా పూర్తి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.ఓటు చోరీపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. ప్రజల ఓటు హక్కును కాపాడే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుంది. ఓటు హక్కు విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు" అని బాలు నాయక్ స్పష్టం చేశారు.ధర్నా సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,

# మునుగోడులో వైద్య సమీక్ష శిబిరం

**కంటి చికిత్సల కోసం 15 మంది రోగుల ఎంపికలి**

**జన సముద్రం న్యూస్ ।నల్లగొండ। మునుగోడు । అక్టోబర్ 8**
కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాల్లో భాగంగా బుధవారం మునుగోడులో వైద్య సమీక్ష శిబిరాన్ని నిర్వహించారు.గతంలో కంటి వైద్య శిబిరాల్లో గుర్తించిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని సమీక్షించారు.ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

సమీక్షకు హాజరు కావాల్సిన 43 మంది రోగుల్లో 26 మంది శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా గతంలో శస్త్రచికిత్సకు ఆసక్తి చూపని లేదా వైద్యపరంగా అనర్హులుగా గుర్తించిన వారిలో 51 మంది



శిబిరానికి హాజరయ్యారు.వైద్యుల పరీక్షల అనంతరం 15 మంది రోగులను శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు.మరో 10 మంది రోగులను శస్త్రచికిత్సకు అనర్హులుగా గుర్తించారు. అలాగే 40 మంది రోగులకు జనరల్ ఫిజీషియన్ వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా అవసరమైన మందులు కళ్లద్దాలను అందించారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించడంతో పాటు అవసరమైన వారికి తదుపరి చికిత్స శస్త్రచికిత్స సదుపాయాలను కల్పించేందుకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చర్యలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా మరిన్ని వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# మహిళా సంఘాలకు చేయూత.. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి

**గోడుకొండ్ల, వి.టి.నగర్‌లో మహిళా సమాఖ్య భవనాలకు శంకుస్థాపన గొల్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం. . ధైర్యపురి తండాలో మహిళా సంఘ భవనం ప్రారంభం**

**గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తున్నాం: ఎమ్మెల్యే బాలు నాయక్**





**చింతపల్లి, అక్టోబర్ 8 (జన సముద్రం న్యూస్ ప్రతినిధి ):**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు మహిళా సంఘాలను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తూ, గ్రామాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

చింతపల్లి మండలంలో గురువారం ఎమ్మెల్యే బాలు నాయక్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గోడుకొండ్ల, వి.టి.నగర్‌లో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, గొల్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ధైర్యపురి తండాలో నిర్మించిన మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించారు గోడుకొండ్లలో మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన.గోడుకొండ్ల గ్రామంలో వీబీజీఆర్‌ఏఎంజీ నిధుల నుంచి రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘం భవనానికి ఎమ్మెల్యే బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలకు సొంత భవనం అందుబాటులోకి వస్తే సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, పొదుపు సంఘాల కార్యకలాపాలను మరింత సౌకర్యవంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. పొదుపు కార్యక్రమాలతో పాటు వివిధ జీవనోపాధి మార్గాలను చేపట్టి కుటుంబ ఆదాయాన్ని పెంచుకునేలా మహిళా సంఘాలకు అవసరమైన సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. వి.టి.నగర్‌లోనూ భవన నిర్మాణానికి శ్రీకారం. గోడుకొండ్ల గ్రామ పరిధిలోని వి.టి.నగర్‌లో మహిళా సమాఖ్య సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. మహిళలు తమ సంఘ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించుకునేందుకు ఇలాంటి భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. గ్రామీణ మహిళల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు.గొల్లపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనఅనంతరం గొల్లపల్లి గ్రామంలో వీబీజీఆర్‌ఏఎంజీ, ఎస్సీ ఉప ప్రణాళిక నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బాలు నాయక్ శంకుస్థాపన చేశారు

గ్రామాల్లో రహదారుల అభివృద్ధి ప్రజల రోజువారీ రాకపోకలకు ఎంతో కీలకమని అన్నారు.మెరుగైన రహదారి సౌకర్యాలతో ప్రజలు, రైతులు, విద్యార్థులు, వాహనదారులు సురక్షితంగా రాకపోకలు సాగించగలరని పేర్కొన్నారు. ఎస్సీ ఉప ప్రణాళిక నిధులను అర్హత ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు వినియోగిస్తూ అన్ని వర్గాల ప్రజలకు మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ధైర్యపురి తండాలో మహిళా సంఘ భవనం ప్రారంభంధైర్యపురి తండాలో వీబీజీఆర్‌ఏఎంజీ నిధులు రూ.10 లక్షలతో నిర్మించిన గ్రామ మహిళా సంఘ భవనాన్ని ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అవసరాలను గుర్తించి ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు.మహిళా సంఘాల బలోపేతం ద్వారా గ్రామీణ మహిళలకు మరిన్ని ఆర్థిక అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మహిళలు పొదుపు, రుణాలు, చిన్నతరహా వ్యాపారాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.గ్రామాల అభివృద్ధి, మహిళల సంక్షేమం, పేదల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో దొంతం అలివేలు సంజీవరెడ్డి, జాటావత్ హరినాయక్, ముచర్ల గిరి, ఎరుకల వెంకటయ్య గౌడ్, కొండూరు పవన్ కుమార్, కాశగోని వెంకటయ్య, అనంతుల శ్రీను గౌడ్, వాంకుడోత్ అనిత, దాసు, అంగిరేకుల నాగభూషణం, వాంకుడోత్ రవి నాయక్, మాస

# సాయిరెడ్డిగూడలో ఎండిపోతున్న పంటలు: విద్యుత్ అడిషనల్ ఇంజనీర్ పర్యటన

**కందుకూరు న్యూస్ (అక్టోబర్ 08)జనసముద్రం**



సత్తినేని వెంకట్రాంరెడ్డి అభ్యర్థన మేరకు సాయిరెడ్డిగూడ గ్రామంలో నీటి సరఫరా లేక వరి పొలాలు ఎండిపోతున్న తీవ్ర సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. ఈ క్రమంలోనే గురువారం మధ్యాహ్నం కందుకూరు విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

?గ్రామంలో వరి పొలాలకు సరైన సమయానికి విద్యుత్, నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని రైతుల నుండి ఫిర్యాదులు అందడంతో కె ఎల్ ఆర్ సూచనల మేరకు ఉన్నతాధికారులు ఈ పర్యటన చేపట్టారు. ముఖ్యంగా జమాలుభాయి తండా, తేరట్ శంకర్ పొలాల వద్ద విద్యుత్ సమస్య తీవ్రతను రైతులు డివిజనల్ ఇంజనీర్‌కు స్వయంగా చూపించారు.

లో–వోల్టేజ్ సమస్యకు తక్షణ పరిష్కారం:

పంట పొలాల్లో లో–వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు, విద్యుత్ అంతరాయాలను నివారించేందుకు గ్రామ సరిహద్దుల్లో అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు, లైన్ వైర్లు వెంటనే ఏర్పాటు చేస్తామని డివిజనల్ ఇంజనీర్ హామీ ఇచ్చారు.

?కరెంట్ ఏ ఏ వేళల్లో కోత పడుతోంది, ఎప్పుడు సరఫరా పునరుద్ధరిస్తున్నారనే అంశాలపై స్థానిక రైతులు అధికారులతో మాట్లాడారు. రైతులందరూ తమ పొలాల వద్దకు వచ్చి లైన్ల సమస్యలను, ట్రాన్స్‌ఫార్మర్ల అవసరాలను అధికారులకు వివరించి తక్షణ సాయం పొందాలని స్థానిక నాయకులు వెంకట్రాంరెడ్డి సూచించారు.

# 10 రోజులు నుంచి రహదారిపైనే ట్రాన్స్‌ఫార్మర్..!

**అధికారుల పని తీరుపై గ్రామస్తుల ఆగ్రహం**

**నరసాపురం అక్టోబర్ 08 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**





నరసాపురం మండలం గొంది గ్రామంలో రహదారిపైనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పైనే ట్రాన్స్‌ఫార్మర్ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారిపై ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంపై సంబంధిత అధికారుల పని తీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో పాటు, ప్రమాదాలకు అవకాశం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను రహదారికి దూరంగా సురక్షిత ప్రాంతానికి తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# చిన్న వెంకన్నకు రూ.2 లక్షల విరాళం

**జన సముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 8 /ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి, విమాన గోపుర స్వర్ణమయ పథకానికి భక్తులు రూ.2,00,012 విరాళంగా అందజేశారు. విజయవాడకు చెందిన గుర్రం పద్మావతి కుటుంబ సభ్యులు రూ.1,00,006, ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన నాళ్ల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు రూ.1,00,006ను గురువారం ఆలయ కార్యాలయంలో అందజేశారు. ఏఈవో నటరాజురావు దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, పథక పత్రాలను అందజేశారు.

# అంగన్వాడి సేవలు వెలకట్టలేనివి

**ఆరోగ్య వర్షిణి ట్రస్ట్ చైర్మన్ నాగిడి రాంబాబు**

**మొగల్తూరు అక్టోబర్ 8 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**





పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరులో ఆరోగ్య వర్షిని ట్రస్ట్ ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సుమారు 60 మంది అంగన్వాడి వర్కర్లను సూపర్వైజర్లను ట్రస్ట్ అధ్యక్షుడు నాగిడి రాంబాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అంగన్వాడీ వర్కర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని వారి సేవలకు తగిన గౌరవం కల్పించాలని ఉద్దేశంతో తమ ట్రస్టు ద్వారా వారికి సత్కారం ఏర్పాటు చేశామని ఆరోగ్య వర్షిని ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వాటిలో ప్రధానంగా విద్యా వైద్యం అవసరమైన వారికి వారి అవసరాన్ని బట్టి ట్రస్ట్ సహకారం అందిస్తుంది అన్నారు. గ్రామాల్లోని చిన్నారులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు వారి సంరక్షణ చూస్తూ అంగన్వాడీ వర్కర్లు సేవలందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా, ఎస్సై జయలక్ష్మి అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రైతుల సంక్షేమానికే ప్రాధాన్యం

## ఎమ్మెల్యే నెలవల. విజయశ్రీ



నెల్లూరు, అక్టోబర్ 8, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

రైతుల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ ఎన్. విజయశ్రీ అన్నారు. గురువారం రెవిన్యూ అధికారులు సింగనాలత్తురు గ్రామంలో ఏర్పాటుచేసిన రైతు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఆ గ్రామ పంచాయితీ పరిధిలో నిర్వహించిన రీ -సర్వే భూములకు ప్రభుత్వం భూ హక్కు కల్పిస్తూ రాజముద్ర తో కూడిన 623 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత భూమి ఉన్న రైతులు వాటికి హక్కు పత్రాలు లేని కారణంగా కూటమి ప్రభుత్వం సమగ్ర భూ సర్వే నిర్వహించి, అన్ని హక్కులు కలిగిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసి ఆదుకుందని గుర్తు చేశారు. భూ సమస్యలు శాశ్వత పరిష్కారానికి రీ సర్వే ద్వారా ఎప్పటికీ రైతు సమస్య ఎదుర్కొనకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. 2027 నాటికి రాష్ట్రవ్యాప్తంగా రి సర్వే పూర్తి చేసి పట్టాలు అందేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. రైతుల సమస్యలను పరిష్కరిస్తూ, వారి సంక్షేమానికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని

తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజేంద్ర, ఎంపీడీవో గోవర్ధన్, పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు, నెల బల్లి సొసైటీ ప్రెసిడెంట్ శ్రీహరి రెడ్డి, పార్టీ కార్యదర్శి మనోహర్ రెడ్డి, పలు శాఖల అధికారులు, పార్టీ నాయకులు, రైతులు హాజరయ్యారు.

# అమరావతి పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా

### మహిళా అధ్యక్షురాలుగా స్వరూపా రాణి నియామకం

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 8;

అమరావతి పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మాతంగి స్వరూపా రాణి ని అమరావతి పార్టీ గౌరవ అధ్యక్షులు దేగల బాబు (జబర్దస్త్ బాబు), వ్యవస్థాపక అధ్యక్షులు దేగల సైదరాజు, ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు ఆదేశాల మేరకు.. అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి గురువారం నియమించటం జరిగింది.

ఈ సందర్భంగా ఆమె వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.



మాతంగి స్వరూపా రాణి,
ఉమ్మడి గుంటూరు జిల్లా అమరావతి పార్టీ మహిళా అధ్యక్షురాలు.

# ప్రతి పదవికి 3 మూడు పేర్లు ప్రతిపాదించాం



- తుది నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబుదే
- రాష్ట్ర రాజకీయాలు వేరు గ్రామ రాజకీయాలు వేరు
- విడవలూరు మండలంలో అందరూ టిడిపి వైపే ఉన్నారు.
- పల్లె పండుగ 3.శీలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.

నెల్లూరు, అక్టోబర్ 8, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి అభ్యర్థి నియామకంకు మూడు పేర్లు ప్రతిపాదించి అధిష్టానం కు పంపించామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం విడవలూరు మండలంలో పల్లె పండుగ 3.ాలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందుతున్నాయని విడవలూరు మండలంలో ప్రజలందరూ టిడిపి వైపు ఉన్నారని ఆమె అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల వివరాలను ప్రతి పోటీకి ముగ్గురు పేర్లను సీఎం కి ప్రతిపాదించామని కానీ అభ్యర్థుల ఫైనల్ జాబితా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయిస్తారని ఆమె తెలిపారు. అభ్యర్థి ఎవరైనా అందరూ కలిసికట్టుగా పనిచేసే స్థానిక సంస్థలలో100% ఫలితాలు సాధించాలని సూచించారు. రాజకీయాలలో రాష్ట్ర రాజకీయాలు, జిల్లా రాజకీయాలు, గ్రామ రాజకీయాలు వేరని, దానిని నాయకులు కార్యకర్తలు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. టిడిపి పార్టీ సిద్ధాంతం వేరని, తుది నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబుది అన్నారు. సంక్షేమం అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని ప్రజల సైతం కూటమిని ఆదరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారం తీసుకోవడం గర్భిణీ స్త్రీలు అలవర్చుకోవాలి

## సిడిపిఓ జహ్రాబి

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 8



9వ అంతర్జాతీయ పోషణ మాస ఉత్సవాల సందర్భంగా లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ పరిధి నందు సిడిపిఓ జహరాబి ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. సిడిపిఓ జహరాబి మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం గర్భిణీ స్త్రీలు అలవర్చుకోవాలని తల్లులు పిల్లలు సమతుల్య ఆహారం తీసుకుంటూ దానితో పాటు ఆహారంలో చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని . సిడిపిఓ పేర్కొన్నారు ప్రతి కుటుంబం కూడా ఇలాంటి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు హెల్త్ సూపర్వైజర్ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే. సిగమాల గంగయ్య 23వ వర్ధంతి సందర్భంగా

## ఆశ్రమంలో అద్భుత అన్నదానం



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ అక్టోబర్ 08

ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం నూకనపల్లె గ్రామస్తులు కీర్తిశేషులు సిగమాల గంగయ్య గారి తనయుడు సినిమాల వెంకటసుబ్బయ్య మనవడు ఫిరోజ్ మనవరాలు గౌరీ ప్రసన్న చేతులు మీదుగా మరియు కుమారులు- కోడళ్ళు కూతుర్లు కుమార్తెలు - అల్లుళ్ల మనవాళ్లు- మనవరాళ్లు ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు మూడు పూటలా సిగమాల వారి కుటుంబ సభ్యులు మరియు వారి వియ్యంకుల వారి కుటుంబ సభ్యులు అద్భుతమైన ప్రత్యేక అన్నసంతర్పణం జరిపించి అందరి ఆకలి తీర్చారు సిగమాల వారి కుటుంబ సభ్యులు కు వారి వియ్యంకుల కుటుంబ సభ్యులకు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపి కీర్తిశేషులు శిఘమాల గంగయ్య గారికి ప్రత్యేక 23వ వర్ధంతి నివాళులు తెలిపారు.

సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టినరోజులకు మరియు పెళ్లిరోజులకు మరియు ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించవలసిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్ల ద్వారా రిజిస్టర్ చేపించుకోను గొప్ప అవకాశాన్ని జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ప్రత్యేకంగా తెలిపారు

9703105755,9030068619,8501005384,7893603901.

# కార్పొరేట్‌కు దీటుగా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి








నెల్లూరు, అక్టోబర్ 8, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాలను మంత్రి నారాయణ తో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా రూ.8కోట్లకు పైగా నిధులతో ఆధునీకరించిన ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల మంత్రి నారాయణ విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేసిన ఎమ్మెల్యే టీచర్స్, పేరెంట్స్, విద్యా కమిటీ ఆత్మీయ సదస్సులో విద్యార్థుల భవిష్యత్తుపై దిశానిర్దేశం

నెల్లూరును ఆదర్శంగా తీసుకొని జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో విద్యా వసతులను మెరుగుపర్చాలని పిలుపురాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దేందుకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ నిరంతరం కృషి చేస్తున్నారని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ రూ. 8 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేసిన నెల్లూరు నగరంలోని ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాలను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కలిసి గురువారం ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. టీచర్స్, పేరెంట్స్, విద్యా కమిటీ ఆత్మీయ సదస్సులో పాల్గొని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రసంగించారు.

**ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ**

మంత్రి నారాయణ నేతృత్వంలో నెల్లూరు రూరల్, అర్బన్ ప్రాంతంలో 24 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసుకొని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నట్లు ప్రశాంతి రెడ్డి తెలిపారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ పాఠశాలలపై ఎంత శ్రద్ధ చూపిస్తున్నారో.. ఆయనకు విద్య నేర్పిన మంత్రి నారాయణ కూడా అంతే స్థాయిలో ప్రభుత్వ బడులపై శ్రద్ధ పెట్టారని తెలిపారు. జిల్లాలోని మిగతా ప్రాంతాలు కూడా నెల్లూరును ఆదర్శంగా తీసుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.

**ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ చూపించాలి**

మన జిల్లాకు నారాయణ లాంటి మంత్రి ఉండటం ప్రజల అదృష్టమని ప్రశాంతి రెడ్డి అన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపర్చడం ఆనందంగా ఉందన్నారు. తాము కూడా వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీపీఆర్ స్కూలు ద్వారా 2016 నుంచి ఎలాంటి రాజకీయ, సిఫార్సులతో సంబంధం లేకుండా పేద పిల్లలకు ఉచిత విద్యనందిస్తున్నామని చెప్పారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కూడా అభివృద్ధి చేసే అవకాశం దక్కడం భగవంతుడు తమకిచ్చిన అదృష్టంగా భావిస్తున్నామని ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో సమయం గడపాలని.. పిల్లల ప్రవర్తనపై దృష్టి పెట్టాలని కోరారు.

# భారత దేశంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం లేదు

## -డాక్టర్ నీలకంఠాపురం రఘువీరా రెడ్డి.






కుందుర్పి అక్టోబర్ 8, జన సముద్రం న్యూస్:

భారత దేశంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం లేదని, ఈవీఎంలే మోడీని ప్రధానిగా ఎన్నుకున్నాయని ఏఐసీసీ సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరా రెడ్డి ఘాటుగా విమర్శించారు.

కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను బర్తరఫ్ చేయాలని, 2024 లో ఏర్పడిన బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు పరచాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం

కళ్యాణదుర్గం పట్టణంలోని గాంధీ చౌక్ కూడలిలో చేపట్టిన నిరసన దీక్షలో ఆయన మాట్లాడారు.

“ఓట్ల చోరీతో గద్దెనెక్కిన ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య ప్రభుత్వం అనవచ్చునా? బీజేపీ ప్రభుత్వాన్ని దొంగ ప్రభుత్వం, 420 ప్రభుత్వం అంటూ పిలవాలి. రాజ్యాంగ వ్యవస్థలన్నీ బీజేపీ కనుసైగల్లో నడుస్తున్నాయి. గాడి తప్పిన పాలనను నియంత్రించడానికి, దేశాన్ని, పౌర హక్కుల్ని కాపాడటానికి కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. ఒక్క ఓటు ఆదరణ లేని 80 నియోజకవర్గాల్లో బీజేపీ గెలవడం సాధ్యమా?“ అంటూ ఆయన ప్రశ్నించారు. ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ రాజనం చేయాలని కళ్యాణ్ దుర్గం పట్టణంలో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం కళ్యాణ్ దుర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్వతంత్ర సమరయోధులు, దివంగత, మాల్ ఎర్రి స్వామి సంతాప సభకు రఘువీరారెడ్డి వెళ్లారు. ఎర్రిసామి పార్టీకి చేరవేసిన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అంతక మునుపు ఎర్రి స్వామి చిత్ర పటానికి రఘువీరా రెడ్డి , నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జనరల్ సెక్రెటరీ గొల్ల బొజ్జప్ప, అందరికీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గౌని తిప్పేస్వామి మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్, నిజవల్లి,గోపాల్, అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, గంగాధర, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు, చంద్రశేఖర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కృష్ణాపురం బొట్టు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి, భీమదేవరపల్లి సబ్‌స్టేషన్లను తనిఖీ చేసిన సీఎండీ

- విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ముందస్తు చర్యలు
- క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: సీఎండీ

ఎల్కతుర్తి, అక్టోబర్ 8 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా పరిధిలోని ఎల్కతుర్తి, భీమదేవరపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్, 132/32 కేవీ భీమదేవరపల్లి సబ్‌స్టేషన్‌లను టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, ఐఏఎస్ గురువారం తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమీక్షించారు. వినియోగదారులు ఎదుర్కొంటున్న వోల్టేజ్ హెచ్చుతగ్గులు, తక్కువ వోల్టేజ్ సమస్యలు, ఫీడర్ల పనితీరు, విద్యుత్ సరఫరాలో తలెత్తుతున్న సాంకేతిక ఇబ్బందులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

సమస్యలకు గల కారణాలను గుర్తించి, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలను సమీక్షించారు. క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా మాట్లాడిన సీఎండీ.. విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే





సమస్యలను వేగంగా గుర్తించి, అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

వోల్టేజ్ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి లోడ్ బ్యాలెన్సింగ్ చేపట్టడంతో పాటు అవసరమైన చోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పరిశీలించాలని, ఫీడర్లపైలోడ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

సబ్ స్టేషన్లలోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, బ్రేకర్లు, ఇతర విద్యుత్ పరికరాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లోపాలు తలెత్తిన వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు.క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విద్యుత్ సరఫరాపై నిరంతరపర్యవేక్షణకొనసాగించాలని,వినియోగదారుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా స్పందించి మెరుగైన సేవలు అందించాలని సీఎండీ దిశానిర్దేశం చేశారు.

సీఎండీ వెంట హనుమకొండ ఎస్ఈ సామ్య నాయక్, ఏడీఈ వంశీ, ఏఈలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ కు వినతి పత్రం

జనసముద్రం న్యూస్ ,8/10/2026

ఆమడగూరు మండలం తుమ్మల గ్రామం పంచాయతీ కంచరవాండ్లపల్లి ఎస్సీ కాలనీలో స్మశాన వాటిక మరియు అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కంచరవాండ్లపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ గ్రామస్తులు మరియు యువతరం కలిసి ఈ విన్నప పత్రాన్ని సత్య సాయి జిల్లా కలెక్టర్కు అర్జీ ఇవ్వడం జరిగింది

కంచరవాండ్లపల్లి కాలనీ ప్రజలకు ప్రత్యేకంగా స్మశానవాటికలేకపోవడంతో,కొన్ని సంవత్సరాలుగా ఒకే ప్రదేశంలో మృతదేహాలను ఖననం చేస్తున్నాము. ప్రస్తుతం అక్కడ కొత్తగా గుంత తీయడానికి ప్రయత్నించినప్పుడు గతంలో ఖననం



చేసిన మృతదేహాల ఎముకలు బయటకు వస్తున్న పరిస్థితి ఏర్పడింది. విధిలేని పరిస్థితుల్లో అదే ప్రదేశాన్ని ఉపయోగించాల్సి వస్తోంది. కావున మా కాలనీ ప్రజలకు ప్రత్యేక స్మశాన వాటికకు స్థలం కేటాయించి, అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుచున్నాము.

అలాగే మా కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వ స్థలంలో తగిన స్థలాన్ని కేటాయించవలసిందిగా కోరుతున్నాము.

కావున గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు మా సమస్యలను స్వయంగా పరిశీలించి, న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము

కార్యక్రమంలో ఎస్సీ ఎస్టి జిల్లా కమిటీ నెంబర్ చెరుకూరు గంగులయ్య ఎం ఎన్ మూర్తి టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ ఎస్సీ కాలనీ ప్రజలు యువకులు పాల్గొన్నారు

# “పీవీఆర్ న్యూస్ తెలుగు కథనానికి స్పందన..
## రోడ్డు పక్కన ఉన్న చెత్త కుప్పలు తొలగింపు”




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,**
**మాచర్ల నియోజకవర్గం, రెంటచింతల, అక్టోబర్ 8 :**
రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలు పై బుధవారం పీవీఆర్ న్యూస్ తెలుగు ఛానల్‌లో ప్రసారమైన కథనానికి అధికారుల నుంచి తక్షణ స్పందన లభించింది. కథనంపై స్పందించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ. రెంటచింతల ఎంపీడీవో కు చెత్త గుట్టలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. దీంతో అధికారులు రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ప్రజా సమస్యను పీవీఆర్ న్యూస్ వెలుగులోకి తీసుకురావడంతో అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు.

# అమరావతి పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల పల్నాడు మహిళా అధ్యక్షురాలుగా చిరుగూరి ప్రసన్న నియామకం


చిరుగూరి ప్రసన్న,
అమరావతి పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల పల్నాడు మహిళా అధ్యక్షురాలు.

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 8;**
అమరావతి పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా బాపట్ల పల్నాడు మహిళా అధ్యక్షురాలుగా చిరుగూరి ప్రసన్న ని అమరావతి పార్టీ గౌరవ అధ్యక్షులు దేగల బాబు (జబర్దస్త్ బాబు), వ్యవస్థాపక అధ్యక్షులు దేగల సైదరాజు, ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు ఆదేశాల మేరకు.. అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి గురువారం నియమించటం జరిగింది. ఈ సందర్భంగా ప్రసన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# రాహుల్ గాంధీ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించిన డాక్టర్ షేక్ మహబూబ్ వలి





**మార్కాపురం, అక్టోబర్ 8 (జన సముద్రం న్యూస్)**
కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని పోలీసులు నిర్బంధించడాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, ఓటర్ల జాబితాలో అవకతవకలపై ప్రశ్నించడం ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీకి ఉన్న ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు.
మార్కాపురం పట్టణంలోని గడియార స్తంభం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు, కొత్త పేర్ల చేర్పులు, మార్పులకు సంబంధించిన అంశాలపై ఎన్నికల అధికారులు ప్రజలకు స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని కోరారు.
పౌరుల ఓటు హక్కుల గురించి ప్రశ్నించినందుకు రాహుల్ గాంధీని నిర్బంధించడం ప్రజాస్వామ్య హక్కులను అణచివేయడమేనని మహబూబ్ వలి అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, ప్రజల తరఫున ప్రశ్నించడం, శాంతియుతంగా నిరసన తెలియజేయడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉన్న హక్కులని పేర్కొన్నారు.
కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తేనే ప్రజలకు ప్రజాస్వామ్య వ్యవస్థలపై మరింత విశ్వాసం పెరుగుతుందని అన్నారు.
రాహుల్ గాంధీపై తీసుకున్న చర్యను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని డాక్టర్ షేక్ మహబూబ్ వలి తెలిపారు.
“పౌరుల ఓటు హక్కుల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పనిచేస్తూనే ఉంటుంది” అని ఆయన స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, మార్కాపురం నియోజకవర్గ కేకేసీ అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతర్ల ఇసాక్, పఠాన్ హసన్ ఖాన్, పఠాన్ రసూల్ ఖాన్, జజ్జల, గురువయ్య తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి శ్రేణులకు లోకేష్ దిశా నిర్దేశం




**అక్టోబర్ 08 జనసముద్రం ప్రతినిధి**
తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకాలను ఆదర్శంగా తీసుకుని, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ప్రజలకు అంకితభావంతో పనిచేయాలని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్స్ ‘మీట్ అండ్ గ్రీట్’ కార్యక్రమంలో తణుకు ఎమ్మెల్యే, జోనల్ కోఆర్డినేటర్ ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. పార్టీ శిక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడం,నాయకులు, కార్యకర్తలకు క్షేత్రస్థాయి శిక్షణ, ప్రజలతో నిరంతర అనుసంధానం,పార్టీ నిర్ణయాలను సమన్వయంతో అమలు చేయడం ఇదే లక్ష్యంతో ముందుకు సాగాలని నారా లోకేష్ సూచించారు. “సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు” అనే టీడీపీ మూల సిద్ధాంతానికి అనుగుణంగా ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

# భీమవరంలో మీ మార్ట్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు




**భీమవరం అక్టోబర్ 08**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
భీమవరం వైఎస్సార్ కాలనీలో మీ మార్ట్ స్టోర్ ను గురువారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. ఈ స్టోర్ లో మార్కెట్ ధరల కంటే తక్కువ ధరలకే సుమారు 70 నుంచి 250 సరకులు లభిస్తాయని, పప్పు దినుసులు, వంటనూనెలు, సుగంధ ద్రవ్యాలు, ప్యాకేజ్డ్ పిండి ఉత్పత్తులు, పర్సనల్ కేర్ సోప్సు, డిటర్జెంట్ లు వంటి ప్రతిరోజూ అవసరమయ్యే వస్తువులు అందుబాటులో లభిస్తాయన్నారు.
ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ వో సరోజినీ, ఏఎస్ వో రవిశంకర్, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణం లో నీలి నీడ లు.. పట్టించు కోని అధికారులు..!!

**నెల్లూరు, అక్టోబర్ 8, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గంలో రూ.16.50 కోట్లతో చేపట్టిన గూడూరుతూపిలిపాళెం డబుల్ రోడ్డు నిర్మాణంపై ప్రజల్లోప్రశ్నలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. చిల్లకూరు మండలం పల్లమాల నుంచి వాకాడు మండలం తూపిలిపాళెం వరకు 17 కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాల్సిన ఈ రహదారికి కేంద్ర ప్రభుత్వం 2023లో నిధులు మంజూరు చేసింది. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి తొలుత కొన్ని కల్వర్టులు నిర్మించారు. అయితే తిమ్మానాయుడుపాళెం రైస్ మిల్లు వద్ద, కోటమ్మ గుడి వద్ద రెండు కల్వర్టులు, కోట పంచాయతీ కార్యాలయం వద్ద అవసరమైన కల్వర్టులు నిర్మించలేదన్న ఆరోపణలు ఉన్నాయి. కోట గాంధీబొమ్మ నుంచి కొడవలూరు సుదర్శనమ్మ ఇంటి వరకు సిమెంటు రోడ్డు వేసిన తర్వాత బిల్లులు చెల్లించలేదన్న కారణంతో పనులు సుమారు మూడేళ్లు నిలిచిపోయాయి. 2026 సెప్టెంబరులో తిరిగి పనులు ప్రారంభమైనా, గత సమస్యలకు పూర్తిస్థాయి పరిష్కారం చూపకుండానే నిర్మాణం సాగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**డబుల్ రోడ్డుకు.. వెడల్పులో కోతలు!**
కొడవలూరు సుదర్శనమ్మ ఇంటి నుంచి మహాలక్ష్మమ్మ గుడి వరకు డబుల్ రోడ్డుకు అవసరమైనంతస్థలంఅందుబాటులో లేకపోవడంతో రహదారి విస్తరణకు ఆర్అండ్‌బీ, రెవెన్యూ అధికారులు భూమిని సేకరించాల్సి ఉందని స్థానికులు చెబుతున్నారు. కానీ ఒకచోట సుమారు 10 అడుగులు, మరోచోట 15 అడుగులు, ఇంకోచోట 20 అడుగుల వెడల్పుతో నిర్మాణం సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఒకే ప్రాజెక్టుకు ఒకే ప్రమాణం ఉండాల్సి ఉండగా చోటుచోటా కొలతల్లో తేడాలు ఎందుకు వస్తున్నాయన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. డబుల్ రోడ్డుకు అవసరమైన భూమిని ముందుగానే సేకరించి, నిర్ణీత వెడల్పుతో నిర్మాణం చేపట్టాల్సి ఉండగా అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోందని ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది భూయజమానుల ఒత్తిళ్లు, ఇతర ప్రయోజనాల కారణంగా రహదారి వెడల్పు తగ్గుతున్నదన్న అనుమానాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ ఆరోపణలకు అధికారిక నిర్ధారణ లేకపోవడంతో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో కొలతలు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

**కొత్తపాళెం వద్ద డబుల్ నిధులు.. సింగిల్ రోడ్డు నిర్మాణమా?**
రోడ్డు వెడల్పు విషయంలో తలెత్తిన ప్రశ్నలకు కొత్తపాళెం బ్రిడ్జి వద్ద కనిపిస్తున్న పరిస్థితి మరింత బలం చేకూరుస్తోందని స్థానికులు చెబుతున్నారు.




బ్రిడ్జికి ఇరువైపులా డబుల్ రోడ్డుకు బదులుగా సింగిల్ రోడ్డు మాదిరిగా నిర్మాణం జరిగిందని వారు పేర్కొంటున్నారు. బ్రిడ్జికి ముందు, అవతలి వైపు రహదారి వెడల్పు గణనీయంగా తగ్గడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు ఇబ్బందులు ఏర్పడటంతో పాటు రద్దీ సమయాల్లో ప్రమాదాల ముప్పు ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరై ఉండగా, బ్రిడ్జికి ఇరువైపులా సింగిల్ రోడ్డు మాదిరి నిర్మాణం ఎలా జరిగిందో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. డబుల్ రోడ్డుకు నిధులు, నిర్మాణంలో సింగిల్ రోడ్డు అన్న పరిస్థితి నేపథ్యంలో ‘కాంట్రాక్టర్‌కు డబుల్ ధమాకానా?‘ అనే ప్రశ్న స్థానికుల్లో వినిపిస్తోంది. ఇది తుది నిర్మాణ రూపమా, తాత్కాలిక పనుల వల్ల ఏర్పడిన పరిస్థితా అన్నది అధికారులు కొలతలు, నమూనా ప్రణాళిక ఆధారంగా తేల్చాల్సి ఉంది. బ్రిడ్జి పరిసరాల్లో రహదారి వెడల్పు, నిర్మాణ ప్రమాణాలు, వాహన భద్రతను ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

**కల్వర్టులు పాతవే.. రహదారి ఎత్తు కొత్తదే!**
రహదారి వెడల్పుతో పాటు నిర్మాణానికి ముందు చేపట్టాల్సిన ఇతర పనులపైనా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ స్తంభాలు, చెట్లు, నీటి కుళాయి గుంటలు, వాల్వ్ గుంటలను తొలగించకుండానే రోడ్డు పనులు కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మార్జిన్లు ముందుగానే నిర్ధారించి, అడ్డంకులను తొలగించి, సంబంధిత శాఖల సమన్వయంతో నిర్మాణం చేపట్టాల్సి ఉండగా ఆ ప్రక్రియ పూర్తికాకుండానే పనులు సాగుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో పాత రహదారి స్థాయికి అనుగుణంగా నిర్మించిన కల్వర్టులనే కొత్త రహదారికి ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు మరో సమస్యను తెరపైకి తెస్తున్నాయి. కొత్త రహదారి ప్రస్తుత స్థాయి కంటే సుమారు రెండు అడుగులు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తుకు పెరగనున్న నేపథ్యంలో పాత కల్వర్టులను తొలగించి, కొత్త రహదారి స్థాయికి సరిపోయేలా కల్వర్టులు నిర్మించాల్సి ఉందని స్థానికులు చెబుతున్నారు. అయితే పాత కల్వర్టులు బలంగా ఉన్నాయంటూ వాటినే కొనసాగిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. రహదారి ఎత్తు పెరిగి కల్వర్టులు పాత స్థాయిలోనే మిగిలితే వర్షపు నీటి ప్రవాహానికి ఆటంకాలు ఏర్పడే అవకాశముందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొత్తపాళెం బ్రిడ్జి వద్ద రక్షణ కంచె ఏర్పాటు చేయాల్సిన అవసరమున్నా, రహదారి వెడల్పే ప్రశ్నార్థకంగా మారడంతో భద్రతా ఏర్పాట్లపైనా ఆందోళన నెలకొంది.

**మూడేళ్ల విరామం.. మళ్లీ మొదలైన పనుల్లోనూ ప్రశ్నలే!**
మూడేళ్లపాటు నిలిచిపోయిన పనులు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలోనైనా గత లోపాలను సరిదిద్దుతారని ప్రజలు ఆశించగా, వెడల్పు, కల్వర్టులు, అడ్డంకులు, భద్రత వంటి అంశాలపై కొత్త ప్రశ్నలు తలెత్తడం ఆందోళన కలిగిస్తోంది. కాంట్రాక్టర్ తనకు అనుకూలంగా పనులు కొనసాగిస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో అధికారులు కేవలం పనుల పురోగతిని పరిశీలించడం కాకుండా నిర్మాణ కొలతలు, నాణ్యత, రహదారి వెడల్పు, కల్వర్టుల స్థాయి, మార్జిన్లు, విద్యుత్ స్తంభాలు, చెట్లు, నీటి గుంటలు, కొత్తపాళెం బ్రిడ్జికి ఇరువైపుల నిర్మాణాన్ని సమగ్రంగా తనిఖీ చేయాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను నిగ్గు తేల్చాలని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. డబుల్ రోడ్డుకు మంజూరైన నిధులకు అనుగుణంగా పూర్తి స్థాయి డబుల్ రోడ్డు నిర్మిస్తున్నారా? కొత్తపాళెం బ్రిడ్జికి ఇరువైపులా సింగిల్ రోడ్డు ఎందుకు వచ్చింది? అవసరమైన చోట భూమి సేకరణ ఎందుకు జరగలేదు? పాత కల్వర్టులనే కొనసాగించడానికి సాంకేతిక కారణాలేమిటి? అనే ప్రశ్నలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని వారు కోరుతున్నారు. నిర్మాణం పూర్తయిన తర్వాత లోపాలు బయటపడితే బాధ్యత ఎవరిదన్న పరిస్థితి రాకుండా ఇప్పుడే నాణ్యత, కొలతలు, భద్రతా ప్రమాణాలను నిర్ధారించి, అవసరమైన చోట మార్పులు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ భీమవరం నియోజకవర్గం

**- అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
**- పలు గ్రామంలో సిసి రోడ్లు, బిటి సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేసి పలు రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం /వీరవాసరం**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. వీరవాసరం మండలంలో పల్లె పండగ 3.0 లో భాగంగా గురువారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, పలు రోడ్లను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. నందమూరుగరువు, వీరవాసరం, వడ్డిగూడెం, తలతాడితిప్ప, మత్స్యపురి, మెంటేపూడి, బాలేపల్లి, మత్స్యపురిపాలెం గ్రామంలో సిసి రోడ్లు, బిటి సిసి రోడ్లకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపనలు చేసి పలు రోడ్లను ప్రారంభించారు. భీమవరం నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్




గా మారిందని, నియోజకవర్గంలోని అన్ని గ్రామంలో పల్లె పండుగ కింద సీసీ రోడ్లు, బిటి రోడ్లను నిర్మించి ప్రారంభించుకుంటున్నామని అన్నారు. పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని, మారుమూల గ్రామాలకు కూడా రోడ్లు వేస్తున్నామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు.
ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామని అన్నారు. రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామ లక్ష్మి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే కూటమి ప్రభుత్వ మంత్రమని, పల్లెల్లో నవోదయానికి నాంది పలుకుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పల్లె పండుగ-3కార్యక్రమానికిశ్రీకారంచుట్టిందనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్ఆర్టీసీ ఈయూటీఎంయూఎన్ఎంయూ జేఏసీ కూటమిని గెలిపించండి..
## రాణిగంజ్ డిపోలో కార్మికులను కోరిన ఈదురు వెంకన్న

**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 8 అక్టోబర్**
టీజీఎస్ఆర్టీసీఎన్నికలనేపథ్యంలోఈయూటీఎంయూ ఎన్ఎంయూ జేఏసీ కూటమిని గెలిపించాలని కోరుతూ గురువారం రాణిగంజ్ డిపోలో కార్మికులనుకలిసినాయకులుప్రచారంనిర్వహించారు .ఈ సందర్భంగా ఎన్ఎంయూ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న రాణిగంజ్ డిపోకు వచ్చి ఆర్టీసీ కార్మికులను కలిసి జేఏసీ కూటమికి తమ ఓటు వేసి ఘన విజయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో ప్రెసిడెంట్ మహమ్మద్ రషీద్, సెక్రటరీ ఎన్. శ్రీనివాస్, స్టేట్ కమిటీ





సభ్యురాలు కె. రేణుక, జోనల్ కమిటీ నాయకురాలు ఆర్.జి. తేజవతి, టీఎంయూ సెక్రటరీ జి. ఉదయ్ ప్రకాష్, టీఎంయూ ప్రెసిడెంట్ ఎం. పండు, పి.ఎన్. కృష్ణ, ఏంటిది సీఎం కృష్ణ, స్టేట్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈయూటీఎంయూఎన్ఎంయూ జేఏసీ కూటమి అభ్యర్థులను గెలిపించి కార్మిక ఐక్యతను చాటాలని నాయకులు కార్మికులను కోరారు.

## లీస్ట్ ఎలిజిబుల్ బాచిలర్ వెబ్ సిరీస్ ను నెట్ ఫ్లెక్స్, ఈటీవీ విన్ లో వీక్షించండి : శివారెడ్డి



**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 8;**

అమరావతి పార్టీ గౌరవాధ్యక్షులు దేగల బాబు (జబర్దస్త్ బాబు) డైరెక్షన్ లో వైవా హర్ష హీరోగా నటించిన "లీస్ట్ ఎలిజిబుల్ బాచిలర్" వెబ్ సిరీస్ ను నెట్ ఫ్లెక్స్, ఈటీవీ విన్ లో ప్రేక్షకులు వీక్షించవల్సిందిగా అమరావతి పార్టీ వ్యవస్థాపకులు దేగల సైదరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి పేర్కొన్నారు.

## జనసముద్రం వార్తకు స్పందన



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
epaper.janasamudram.com
08 Oct 2026 - Page 7 www.janasamudram.com WhatsApp @ +91 94941 84136

నియోజకవర్గానికి తాగునీటి సరఫరాకు ఆటంకం

- ప్రధాన పంట కాలవలో కూలిన భారీ వృక్షం
- మూడు రోజులుగా పట్టించుకోని అధికారులు

నరసాపురం అక్టోబర్ 07
జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్

నరసాపురం ఇసుక ర్యాంపు వద్ద ప్రధాన పంట కాలవలో భారీ వృక్షం కూలిపోవడంతో కాలవలో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. ఈ కాలవ ద్వారా నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు సాగునీరు, తాగునీటి సరఫరా జరుగుతున్న నేపథ్యంలో, వృక్షాన్ని తొలగించకపోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వృక్షం కూలి మూడు రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కాలవలో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న వృక్షాన్ని వెంటనే తొలగించి, తాగునీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజలకు తాగునీరు అందించే కీలక కాలవ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.
ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన వృక్షాన్ని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





- ప్రధాన పంట కాలవలో కూలిన భారీ వృక్షం తొలగింపు

**నరసాపురం అక్టోబర్ 8**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

నరసాపురం నుంచి పాలకొల్లు వెళ్లే రహదారిలో ఇసుక ర్యాంప్ సమీపంలో ప్రధాన పంట కాలవలో భారీ వృక్షం కూలిపోయి నీటి ప్రవాహానికి అడ్డంకి గా మారి మూడు రోజులుగా నిలిచిపోయిన విషయంపై జనసముద్రం పత్రికలో ప్రచురితమైన వార్తకు సంబంధిత అధికారులు స్పందించారు. కాలవలో అడ్డుగా పడిఉన్న భారీ వృక్షాన్ని అధికారులు తొలగించారు. వృక్షం తొలగింపుతో కాలవలో నీటి ప్రవాహానికి ఏర్పడిన అడ్డంకి తొలగిపోయింది. ఈ సమస్యను విలేకర్ ధనుంజయ్ ద్వారా జనసముద్రం పత్రికలో ప్రచురించి సమస్యను పరిష్కరనికి కృషి చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## సమస్య పరిష్కారం కోరుతూ కోవాలని నాయుడుకు వినతి పత్రం సమర్పించిన వీఆర్ఏలు



**నరసాపురం జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

గ్రామ రెవెన్యూ సహాయకులు వి ఆర్ ఏ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుకి నరసాపురం మండలానికి చెందిన వి ఆర్ ఏలు వినతిపత్రం అందజేసారు. వీఆర్ఏల పేస్కేల్ జీతాలు అమలు చేయాలని, అర్హులైన వారికి గ్రేడ్-2 వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలని, నామినీ వీఆర్ఏలను క్రమబద్ధీకరించాలని కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నాయుడు హామీ ఇచ్చారు.

## యర్రబాలెం లో నూతనంగా రూపుదిద్దుకుంటున్న అభయాంజనేయ, వినాయకుడి దేవాలయం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 8;**

మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి మండలం యర్రబాలెం గ్రామంలో బొడ్రాయి సెంటర్ లోని రాములవారి దేవాలయంకు ఎదురుగా నూతనంగా అభయాంజనేయ, వినాయకుడి దేవాలయం రూపుదిద్దుకొంటుంది. ప్రస్తుతం నిర్మాణ దశలో పనులు జరుగుతున్నాయి.

## చెన్నకేశవ కాలనీ 6వ వార్డు లో గడపగడపకి ప్రచారం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 8;**

మాచర్ల పట్టణంలోని చెన్నకేశవ కాలనీ 6వ వార్డు నందు గురువారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు.. డోర్ టు డోర్ తిరిగి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న విధానాన్ని అందరికి వివరించారు. అలాగే ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకొని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి దృష్టికి తెలియపరిచటం, మున్సిపాలిటీలో కూడా ఉన్న సమస్యలను పరిష్కారం చేయమని వార్డు ఇన్చార్జి ఆలేటి వాసు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని వార్డులో ప్రచారం చేశారు.

## సోలార్ శక్తి ప్రతిబింబించాలి :-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08**

ప్రతి ఇంటా సోలార్ శక్తి ప్రతిబింబించేలా ప్రజలు మక్కువ చూపాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. గురువారం స్థానిక వడ్డె ఓబన్న విగ్రహం వద్ద విద్యుత్ శాఖ నిర్వహించిన పీఎం సూర్య ఘర్ సేవా సేతు అభియాన్ పథకం పై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సౌర ఎనర్జి అధిక వాడకం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు అని, సోలార్ ఏర్పాటుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున సబ్సిడీలను ప్రకటించి, ప్రోత్సహిస్తున్నాయని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ లకు 100% సబ్సిడీపై సోలార్ ప్యానల్ ను అందజేస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సోలార్ పై ప్రజలకు అవగాహన, గ్రీన్ ఇండియాకు సపోర్ట్ చేస్తూ




కార్డుబోర్డు వద్ద ఫొటో దిగారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నాగ సురేంద్ర కుమార్, ఏఈలు కోటేశ్వరరావు, శ్రీశైలం, జెస్సి జైకర్, సీతారాములు, కూటమి పార్టీల నాయకులు కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, కొమెర దుర్గారావు, అనంతరాములు, వజ్రం నాయక్, కంభంపాటి అనిల్, మున్నా రాంబాబు, పోలా సత్యం, లాల్ కిషన్, కల్యాణి సోలార్ సిఈవో లీలా ప్రాసాద్, చంటి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పినకోటలో భూ హక్కులకు భరోసా.. కొత్త పట్టాల పంపిణీ

- "మీ భూమిమీ హక్కు" కార్యక్రమంలో జనసేన నాయకులు జమ్మరాజు,
- బోనూరు, చీడిమెట్టు గ్రామాల్లో లబ్ధిదారులకు పట్టాల అందజేత

**అనంతగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ :08**

అనంతగిరి మండలం పినకోట పంచాయతీ పరిధిలోని బోనూరు, చీడిమెట్టు గ్రామాల్లో "మీ భూమిమీ హక్కు" కార్యక్రమంలో భాగంగా కొత్త పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పినకోట పంచాయతీ విలేజ్ రెవెన్యూ అధికారి (వీఆర్వో) రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు కొత్త పట్టాలను అందజేశారు. పినకోట జీనాబాడు పంచాయతీ కూటమినాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.కొత్తపట్టాలు అందుకున్న లబ్ధిదారులను



జమ్మరాజుఅభినందించారు.భూమికి సంబంధించిన హక్కు పత్రాలు ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని, వాటిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పినకోట పంచాయతీ నాయకులు చింత దేవుడు, గడ్డి దొర,పైడితల్లి నాయుడు,దూసరి ప్రసాద్, జీనబాడు గ్రామానికి చెందిన జనసేన నాయకులు జమ్మరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే పినకోట బీజేపీ నాయకుడు గుమ్మడి బొంజుబాబు, పెదకోట బీజేపీ నాయకుడు బంగారు నాయుడు, తెలుగుదేశం నాయకుడు జాకెరు అప్పలకొండ చీడిమెట్టు గ్రామ పెద్ద బుచ్చన్నతోపాటుఆయాగ్రామాలప్రజలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.భూహక్కులకుసంబంధించినసమస్యల ను పరిష్కరించడంతో పాటు అర్హులైన వారికి పట్టాలుఅందించేందుకు చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని నాయకులు సూంచారు భూమికి సంబంధించిన పత్రాలు, రికార్డుల్లో ఏవైనా సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులదృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు. పినకోట పంచాయతీ పరిధిలో జరిగిన ఈ పట్టాల పంపిణీ కార్యక్రమం ద్వారా బోనూరు, చీడిమెట్టు గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు భూ హక్కు పత్రాలు అందడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం రెవెన్యూ అధికారులు,రాజకీయ పార్టీల నాయకులు, ప్రజల సమక్షంలో సజావుగా జరిగింది.

## మాచర్లలో క్రికెట్ సంబరం: ఓల్డ్ టౌన్ కింగ్స్ ఘన విజయంలి

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08**

మాచర్ల: ఓబులేసు పల్లె విక్టర్ లైన్స్ దుర్గి మరియు ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల జట్ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది.

ఈ మ్యాచ్ ను తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కోమటి వీరు టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు.

మొదట బ్యాటింగ్ చేసిన ఓబులేసు పల్లె విక్టర్ లైన్స్ దుర్గి జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు నష్టపోయి 127 పరుగులు చేసింది.

అనంతరం 128 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల జట్టు అద్భుతంగా రాణించింది. 16 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే



కోల్పోయి 128 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

ఈ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన ఓల్డ్ టౌన్ కింగ్స్ మాచర్ల జట్టుకు చెందిన వికాస్ బాబి కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.




అతనికి వైసీపీ పార్టీకి చెందిన మాజీ మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్ రెడ్డి బహుమతి ప్రధానం చేశారు.

## రాయల్స్ ఘన విజయం - 80 పరుగుల తేడాతో వెల్దుర్తి వారియర్స్ చిత్తు




**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08**

గురువారం మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ నెంబర్ 17 లో రెంటచింతల రాయల్స్, వెల్దుర్తి వారియర్స్ జట్లు తలపడ్డాయి.



ఈ మ్యాచ్ ను యువ నాయకులు బాబు ఖాన్, వాసు టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు.

మొదట బ్యాటింగ్ చేసిన రెంటచింతల రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టపోయి 128 పరుగులు చేసింది.

అనంతరం 129 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెల్దుర్తి వారియర్స్, రెంటచింతల బౌలర్ల ధాటికి 14.3 ఓవర్లలో కేవలం 48 పరుగులకే ఆలౌట్ అయింది. దీంతో రెంటచింతల రాయల్స్ 80 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

అద్భుత ప్రదర్శన కనబరిచిన రెంటచింతల రాయల్స్ ఆటగాడు కొమర రాజేష్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు కొమర దుర్గారావు చేతుల మీదుగా ఆయనకు బహుమతిని అందజేశారు.

## పేరుపాలెం నార్త్‌లో అనధికార లేఅవుట్..!

- పట్టించుకోని సంబంధిత అధికారులు
- నిబంధనలు గాలికి..!

**మొగల్తూరు అక్టోబర్ 08**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

మొగల్తూరు మండలం పేరుపాలెం నార్త్ పంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యాలయం నుండి ఏటిమొండి వెళ్లే ప్రధాన రహదారిని ఆనుకుని అనధికార లేఅవుట్ వ్యవహారం చర్చనీయాంశంగామారింది. ఎలాంటి అనుమతులు ఉన్నాయో స్పష్టత లేకుండానే లేఅవుట్ అభివృద్ధి పనులుకొనసాగుతున్నాయనేఆరోపణలువినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ ఏర్పాటు చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులుస్పందించకపోవడంపైస్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. లేఅవుట్‌కు అవసరమైన అనుమతులు, భూమి వినియోగం, రోడ్లు, డ్రైనేజీ తదితర అంశాలను అధికారులు పరిశీలించాల్సి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ




కొరవడిందని స్థానికులు అంటున్నారు. అనధికార లేఅవుట్లకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మౌనం వహిస్తుండటంతో భవిష్యత్‌లో ప్లాట్లు కొనుగోలు చేసే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పరిధిలో అధికారులు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అనుమతి లేని అనధికారులు లేవట్లను పూర్తిగా నివారించాలని అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించి లేఅవుట్‌కు అనుమతులుఉన్నాయా?నిబంధనలుపాటిస్తున్నారా?





అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

## చిన్న వెంకన్న హుండీ ఆదాయం రూ.1.27 కోట్లు.



హుండీలను లెక్కిస్తున్న సిబ్బంది.

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 8/ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి హుండీల ఆదాయాన్ని ఆలయ అధికారులు ప్రమోద కళ్యాణ మండపంలో అత్యంత భారీ భద్రత ఏర్పాట్లు నడుమ ఆలయ అధికారులు హుండీలను గురువారం తెరిచి లెక్కించారు. గడిచిన 15 రోజులకు రూ.1,27,88,160 బంగారం 0.167 గ్రాములు, వెండి 1.573 కేజీలు శ్రీవారి కానుకలుగా వచ్చాయన్నారు. చెల్లని పాత రూ. 2,000(2 నోట్లు)పాత రూ.500 (6నోట్లు) చెల్లని రూ. 7,000 నోట్లతో పాటు 14 పలు విదేశీ కరెన్సీలు వచ్చాయని ఈవో వెంద్ర త్రినాథరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ బి ఎల్ నగేష్ బాబు , ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ భీమవరం మావుళ్ళమ్మ వారి టెంపుల్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చింతమనేని హనుమంతరావు, కంపసాటి నాగ సీత, సిహెచ్. శివకృష్ణ , ఎం శ్రీనివాస రావు ఏఈవోలు, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది , ద్వారకాతిరుమల ఎస్సై టి.సుధీర్, పోలీస్ సిబ్బంది,సేవాదళం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నాం:జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, అక్టోబర్ 8, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా గురువారం అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు.

నెల్లూరు కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాల వారీగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. సుప్రీంకోర్టు తీర్పు అనంతరం



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి దశలవారీగా చేపట్టాల్సిన చర్యలు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికల సామగ్రి సిద్ధం చేసుకోవడం తదితర అంశాలపై సూచనలు చేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో రిజర్వేషన్ల ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన కార్యాచరణను చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల విధులకు సిబ్బంది నియామకం, సిబ్బందికి శిక్షణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై కార్యాచరణ చేపట్టనున్నట్లు చెప్పారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుంచి అవసరమైన ఆదేశాలు అందిన వెంటనే జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల స్పష్టం చేశారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ నందన్, జిల్లా పరిషత్ డిప్యూటీ ఈవో బ్రహ్మయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్రామన్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలో పుట్టా-పేదరిక కష్టాలు అనుభవించా -మంత్రి నారాయణ

**- నెల్లూరులో 23 ప్రభుత్వ హైస్కూళ్లకు అంతర్జాతీయ హంగులు**
**- రూ.20 కోట్ల సీఎస్ఆర్‌తో డాక్టర్ అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్**
**- 80 వేల ఇళ్లలో చూసిన పేదరికమే విద్యాయజ్ఞానికి స్ఫూర్తి**
**- ఆర్ఎస్ఆర్ స్కూల్‌లో మంత్రి నారాయణ**

**నెల్లూరు:అక్టోబర్ 8: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

పేదరికాన్ని పుస్తకాల్లో చదవలేదు.జీవితంలో అనుభవించానని, అందుకే పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నానని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. ఎన్నికల సమయంలో 80 వేల ఇళ్లకు వెళ్లినప్పుడు ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేకపోతున్న నిరుపేద విద్యార్థుల పరిస్థితులను ప్రత్యక్షంగా చూశానని, వారికి నాణ్యమైన విద్య అందిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నానని చెప్పారు.

నెల్లూరు సిటీ నియోజకవర్గం స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ హైస్కూల్‌లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యా కమిటీ సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సదస్సులో నారాయణ మాట్లాడారు.

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పొంగూరు షరణితో కలిసి పాల్గొన్న మంత్రి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని 23 ప్రభుత్వ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. దాతల సహకారంతో ఇప్పటికే 15 పాఠశాలల ఆధునీకరణ పనులు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వం పై భారం వేయకుండా సీఎస్ఆర్ నిధులతో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి




విద్యా వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు.వక్ఫ్‌బోర్డు స్థలంలో రూ.20 కోట్ల సీఎస్ఆర్ నిధులతో డాక్టర్ అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్‌ను స్విమ్మింగ్ పూల్‌తో నిర్మిస్తున్నామని తెలిపారు.

తాటాకు గుడిసెలో పుట్టి, కష్టాల్లో పెరిగానని నారాయణ చెప్పారు. తన తండ్రి ప్రైవేట్ బస్సు కండక్టర్‌గా పనిచేసి తెచ్చిన జీతంతోనే కుటుంబం గడిచేదని తెలిపారు. హరనాథపురం నుంచి వీఆర్సీ వరకు కాలినడకన వెళ్లి చదువుకున్న రోజులను గుర్తుచేసుకున్నారు.

అప్పుడే బాగా చదివి పేదరికాన్ని జయించాలని నిర్ణయించుకున్నానని,
కష్టపడి చదివి ఈ స్థాయికి వచ్చానని తెలిపారు. అందుకే పేద విద్యార్థులకు విద్య అనే శాశ్వత ఆస్తిని పంచాలని నిర్ణయించుకున్నానన్నారు.

గత ప్రభుత్వం మూసేసిన వీఆర్సీని
ఆధునీకరించడంతో నెల్లూరులో విద్యాయజ్ఞానికి శ్రీకారం చుట్టానని మంత్రి తెలిపారు. అదే స్ఫూర్తితో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆర్ఎస్ఆర్ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని కొనియాడారు.

డిజిటల్ తరగతి గదులు, డైనింగ్ హాళ్లు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ ల్యాబ్‌లతో పాటు రోబోటిక్స్, ఆస్ట్రో ల్యాబ్‌లు ఏర్పాటు చేశామని వివరించారు. అధునాతన క్రీడా మైదానాలు, మ్యూజిక్, డ్యాన్స్ గదులను కూడా సిద్ధం చేశామని తెలిపారు.

విద్యార్థులంతా బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌అధికారులు,శాస్త్రవేత్తలు,పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యాభివృద్ధికి వేస్తున్న బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన పీ4 కార్యక్రమానికి తన వంతు సహకారం అందిస్తానని ప్రకటించారు.

**మంత్రి ఉండటం నెల్లూరు అదృష్టం**

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ మంత్రి నారాయణ ఆలోచనలకు అనుగుణంగా ఆర్ఎస్ఆర్ పాఠశాలను తీర్చిదిద్దామని తెలిపారు. నారాయణ విద్యాసంస్థలకు మించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్న మంత్రిని అభినందించారు. ఆధునీకరించిన పాఠశాలల నిర్వహణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు.

పొంగూరు షరణి మాట్లాడుతూ తన తండ్రి పేదరికంతో పడిన కష్టాలను నేటి తరం పిల్లలు పడకూడదనే ఉద్దేశంతో విద్యాయజ్ఞం చేపట్టారని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని 23 హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేస్తున్నామని, పేద పిల్లలకు కార్పొరేట్ విద్యను ఉచితంగా అందించేలా చేస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డీఈఓ బాలాజీరావు, ఎంఈఓ తిరుపాల్, ఆర్ఎస్ఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్,ఐసీడీఎస్ పీడీ శైలజ,అడిషనల్ కమిషనర్ హిమబిందు, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, టీడీపీ నాయకులు బాలాజీ, తిరుమలనాయుడు, విద్యా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నిజమైన పండుగ వాతావరణం కనిపిస్తుంది: ఎమ్మెల్యే కామినేని

**జన సముద్రం న్యూస్ ప్రతినిధి : పండు బాబు**
**ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం అక్టోబర్ 8:**

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ పల్లె పండగ - 3.0 లో భాగంగా కైకలూరు మండలంలోని ఆచవరం, శ్యామలాంబపురం, వింజరం, ఆనందరావుపేట మరియు తామరకొల్లు గ్రామాలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు గ్రామాలల్లో నిజమైన పండగ వాతావరణం కనిపిస్తోందని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గ్రామాల రూపురేఖలను మార్చడమే ధ్యేయంగా రూ. 11,085 కోట్ల భారీ బడ్జెట్‌తో 'పల్లె పండుగ 3.0' అనే అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రాష్ట్ర



వ్యాప్తంగా "పల్లె పండుగ 3.0" ద్వారా సుమారు 15,500 కిలోమీటర్ల మేర బీటీ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రోడ్ల నిర్మాణం వల్ల గ్రామాల్లో రవాణా సౌకర్యాలు మెరుగై,ప్రజల రాకపోకలు సులభతరమవుతాయని తెలియజేసారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో కనీసం రోడ్లు వేసే నాథుడే కరువయ్యారు. వర్షం వస్తే చాలు రోడ్లన్నీ బురదమయమై, స్కూళ్లకు వెళ్లే పిల్లలు, ఆసుపత్రికి వెళ్లే గర్భిణీలు, వృద్ధులు పడే



నరకయాతన మనమంతా చూశాం. కానీ మన కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పల్లెల్లో రోడ్ల విప్లవానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు , నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొత్తా నాగేంద్ర కుమార్ , ఎన్డీఏ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్య లను పరిష్కరిస్తున్న యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 8**

లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజలతో మమేకమై, ప్రజా సమస్యలు వింటు వారి సమస్యలను పరిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ మీ సమస్యలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరులు లక్ష్మీప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇస్తున్న మదన్మోహన్



ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ జయరాం, బిజెపి వెంకటరామరాజు, చింతకుంటపల్లి బాబు, రమణ, రిజ్వాన్, భాస్కర్ రెడ్డి, మల్లీ, టిడిపి



నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మహా పూర్ణాహుతితో ముగిసిన వరుణ యాగం



మూల విరాట్ కి సహస్ర ఘటాభిషేకం చేస్తున్న అర్చకులు.



మహా పూర్ణాహుతి హోమంలో పాల్గొన్న ఈవో త్రినాధరావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు.

**జనసముద్రం న్యూస్/**
**ఏలూరు జిల్లా/అక్టోబర్ 8 /ద్వారకాతిరుమల**

రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి సుభిక్షంగా ఉండాలని ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఉపాలయమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన సహస్ర ఘటాభిషేకం,వరుణ యాగం ,మహా పూర్ణాహుతితో గురువారం వైభవంగా ముగిసింది. మూడు రోజుల పాటు వరుణ జపాలు, వరుణ యాగం, సహస్ర ఘటాభిషేకం నిర్వహించారు. గురువారం మహా పూర్ణాహుతి, ఆశీర్వచనంతో కార్యక్రమాలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు, డీఈవో యర్రంశెట్టి భద్రాజి , ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చింతమనేని హనుమంతరావు, సిహెచ్ శివకృష్ణ, ఎం శ్రీనివాసరావు, అర్చకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముదినేపల్లిలో "సేవా సేతు అభియాన్" అవగాహన సదస్సు







**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: పండు బాబు**
**ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం అక్టోబర్ 8:**

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ముదినేపల్లిలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో "సేవా సేతు అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత్ బిజ్లీ యోజన పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సు లో పాల్గొన్న బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం, ఇంటి పైకప్పులపై సోలార్ విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవడం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు మరియు ఇతర ప్రయోజనాల గురించి ప్రజలు తెలుసుకుని అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది,ముదినేపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీమతి సత్యవోలు నాగలక్ష్మి ఇతర నాయకులు నీలం మల్లేశ్వరరావు , అడుసుమిల్లి సాయి కృష్ణ, మీసాల సత్యనారాయణ,మాడుగుల పూర్ణ చంద్రరావు, వాలిశెట్టి నాగజ్యోతి పాల్గొని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.

# కంభంపాడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో..
# ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 8:**




దేశ వ్యాప్తంగా నిర్వహి స్తున్న "సేవా సంకల్ప్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ ఉత్స వాలు నిర్వహిస్తున్నారు. మాచర్ల మండలంలోని సిడిపిఓ కృష్ణవేణి ఆదేశాల మేరకు.. కంభంపాడు గ్రామంలో రోజువారీ తీసుకునే ఆహారంలో ఉండాల్సిన పదార్థాలు, తక్కువ ఖర్చుతో పోషకా లతో కూడిన ఆహారం ఎలా తీసుకోవచ్చో అంగన్ వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆహార పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన నిర్వహించారు. వివిధ రకాల వంటలు, ఆకు, కాయగూరలు, పండ్లతో ఏర్పాటు చేసిన ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. తీసుకునే ఆహారం కొద్దిగా అన్నం, గుడ్డు, ఆకుకూర, శనగలు, పెసలు, క్యారెట్, బీట్రూట్, అరటిపండు, యాపిల్, దానిమ్మ, నారింజ, మునగాకు, చిరుధాన్యాలు తీసుకోవాల్సిన ఆవశ్యకత, వాటివల్ల కలిగే ప్రయోజనాలను ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ కె. సీతారావమ్మ ,కె. దివ్య , శ్రీలక్ష్మి, శిరీష ,అనురాధ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు .

# కార్యకర్తగా ప్రస్థానం నేడు కాంగ్రెస్ మండల సెక్రెటరీగా ఎదుగుదల
# నమ్మకానికి దక్కిన గుర్తింపు: ఎరుకల నాగయ్య



**జన సముద్రం న్యూస్, ।నల్లగొండ । నాంపల్లి ।,అక్టోబర్ 8**

తనపై నమ్మకం ఉంచి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా బాధ్యతలు అప్పగించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నల్లగొండ డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్‌రెడ్డి మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎరుకల నాగయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఒక సాధారణ కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగి నేడు నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

ఎరుకల నాగయ్యకు నూతన బాధ్యతలు దక్కడం పట్ల దేవత్‌పల్లి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.పార్టీ నాయకులు కార్యకర్తల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నాగయ్య పేర్కొన్నారు.తనకు ఈ బాధ్యతను అప్పగించి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# చిన్న వెంకన్నకు రూ.2 లక్షల విరాళం

**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 8 /ద్వారకాతిరుమల**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి, విమాన గోపుర స్వర్ణమయ పథకానికి భక్తులు రూ.2,00,012 విరాళంగా అందజేశారు. విజయవాడకు చెందిన గుర్రం పద్మావతి కుటుంబ సభ్యులు రూ.1,00,006, ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన నాళ్ల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు రూ.1,00,006ను గురువారం ఆలయ కార్యాలయంలో అందజేశారు. ఏఈవో నటరాజురావు దాతలను ప్రత్యేకంగా అభినందించి స్వామివారి ప్రసాదాలు, పథక పత్రాలను అందజేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram